పద్మనాభరాజు, వల్లూరి

చంద్రకళ

కాకినాడ, 1926

Record no. 487

Padmanābharāju, Vallūri

Candrakaḷa

Kākināḍa, 1926

Record no. 487

Bibliographic Record Target

పద్మనాభరాజు, వల్లూరి.

చంద్రకళ : 5 అంకముల సాంఘీక నాటకము / వల్లూరి శ్రీ పద్మనాభరాజు గారిచే రచియింపంబడినది.- కాకినాడ : ఆంధ్ర జాతీయ గ్రంథమండలి, 1926.

2, 96 p. ;22 cm.

Record no. 487

Padmanābharāju, Vallūri.

Candrakaḷa : 5 aṃkamula sāṅghīka nāṭakamu / Vallūri Śrī Padmanābharāju gāricē raciyimpaṁbaḍinadi.- Kākināḍa : Āṃdhra jātīya Granthamaṇḍali, 1926.

2, 96 p. ;22 cm.

Record no. 487

చంద్రకళ

అను

5 అంకముల సాంఘిక నాటకము.

ఇది

వల్లూరి శ్రీ పద్మనాభరాజు B. A. & D. O. గారిచే

రచియింపఁబడి

ఆంధ్ర జాతీయ గ్రంథమండలివారి తరపున

ప్రచురింపఁబడినది.

కాకినాడ.

Printed & Published

BY

JAYANTI JAGANNADHA SASTRI,

at

The Albert Power Printing Works,

COCANADA.

1926

 [*Price* Re. 1.

ప్రకటన.

ఈ నాటకముయొక్క సర్వహక్కులును గ్రంథకర్తనైన నాకు చెందియున్నవి. కాన నా అనుమతి లేనిదే యెవరును తిరిగి ముద్రించుటగాని, తర్జుమా చేయుటగాని, ప్రదర్శించుటగాని జరుపగూడదు అట్లు జరిపినయెడల నేజేయు శివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఈ నాటకముయొక్క పేరు "చంద్రికళ" అనునది ప్రత్యేకమైన అర్థముతో నా వల్లసమకూర్చబడిన "Literary Composition" గనుక యీ పేరునందుగూడ నాకే కాపీ రైటుహక్కు పూర్తిగా నున్నదని అందరికి తెలియజేయుచున్నది. ఇట్టి పేరు మరియొకరుపయోగించినచో Sec 7 of 3. of 1914 ప్రకారం ప్రాసిక్యూషను చేయబడుదురు.

ఈ నాటకము తూర్పు గోదావరిజిల్లాలో ప్రదర్శించుటకు ఒక సం॥రముకు, మెసర్సు యంగ్మెన్సు హాబీక్లబ్, జగన్నాథపురం, కాకినాడ, వారికి అనుమతి యీయబడినది.

తక్కిన తెలుగు జిల్లాలలో ప్రదర్శించుట కనుమతి కావలయువారు గ్రంథకర్తకు వెంటనే వ్రాయుడు.

V. P. Padmanabhaswami

గ్రంథకర్త.

Cocanada,
10-7-26.

ఈ నాటకమున వచ్చు పాత్రలు

పురుషులు.

1 సూత్రధారుడు

2 విజయసేనుడు—జమీందారుడు

3 జయంతుడు—విజయసేనుని పుత్రుడు

4 భీమసేనుడు, సుబలుడు } జయంతుని బావ

5 చతురుడు—విజయసేనుని మంత్రి

6 స్వార్థచంద్రుడు—విటుడు

7 రామశాస్త్రి—బ్రాహ్మణుడు

8 అహమ్మదు, 9 వెంకడు } దొంగలు

10 రూపుగాడు, రూపుసింగు } స్వార్థచంద్రుని నౌకరు

11 విదూషకుడు, సుబ్బిశెట్టి } —

12 మహమ్మదుసాహేబు—సబ్ యిన్స్పెక్టరు

13 వీరారెడ్డి—సర్కిల్ యిన్స్పెక్టరు; బైరాగి

14 గోపీనాథయ్యరు—పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు

15 మెజస్ట్రీలు

16 వకీలు

17 శెషన్ జడ్జి

— స్త్రీలు. —

1 నటి

2 చంద్రికళ—వేశ్య

3 మేనక—చెలికత్తె

4 శకుంతల—రామశాస్త్రి భార్య

5 శోభనాచలము—చంద్రికళ చెల్లెలు

6 నీతిమతి—విజయసేనుని భార్య

7 చంద్రమతి } జయంతుని భార్య
విమల

8 సుమతి—జయంతుని చెల్లెలు

9 వెంకమ్మ.

(యింకా, రీడర్, పోలీసులు, పురిటీఘు వాడు, పురోహితుడు, బ్రాహ్మణులు, గుమాస్తాలు, యిరుగుపొరుగువారు పురవారకాంతలు మొదలగువారు సమయానుకూలముగా వత్తురు)

శ్రీరస్తు.

చంద్రకళ

నాంది

శ్రీరాముండు దయాసముద్రుఁడిచటన్ • సీతాసమేతంబుగా
నీ శ్రేయెల్లఁబ్రసన్నుఁడై కరుణతో • నీ సభ్యులం బ్రోచుచున్
గారాబంబునఁజూచి వారికిడుతన్ • గంభీర భావంబునన్
గోరంగాఁగల కోర్కెలెల్లనరుసన్ • గూఢ ప్రచారంబునన్

[నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి]

సూత్ర—ఏల నటి యింకను రాలేదు. నటీ! నటీ! ఇటురమ్ము; ఎంత పిలిచినను రావేమి?

నటి—(ప్రవేశించి) ఏల నా యనుంగు మిత్రమా! ఇంత తొందరగాఁ బిలిచితివి?

సూత్ర—నటీ! "నాథా" యనుటమాని "యనుంగు మిత్రమా" యని మొదలిడితివి? సతీమణీ! పిలుపుభేదమున కేమయిన కారణముండునా? లేక యిదియొక వగయా?

నటి—నేను వగలమాఱినిగాను. నాగరికత హెచ్చినకొలఁది వివాహబంధములు సడలుచున్నవి. కొన్ని దేశములయందు వివాహ

ములై దేండ్ల కంట్రాక్టుగా మారిపోయినవి. వివాహములు పూర్వకాలమునందు జీవాత్మలకే జరుగుచుండెడివి. జీవునకు స్త్రీ పురుషభేదము లేదనియు, నుపాధి వీడినతోడనే జీవుని గతి యవాచ్యమనియుఁ దెలిసినవెంటనే వివాహబంధములు స్థూలశరీరములకే యను నిజమెఱింగి జనులాబంధములను వడిగా మార్చుచున్నారు. ఈ మధ్య పశ్చిమ దేశములలో నొక్కయెడ,

కం. పెండ్లియైనది మొదలుగ
రెండేడులలోన సంతు • లేకుండినచో
దండుగ బేరంబిదియని
రెండవపతిసతులు దగవ • రింపఁగనొప్పున్. 2.

ఇట్టిమార్పులకు దగిన కాలమిది. మనదేశమున జాతి మతభేదములు లేక వివాహములొనర్ప సమకట్టిన "బిల్లు"లను జూడలేదా పోనిమ్ము, సినిమాలు, నాటకములు చూచుటకు, కాఫీహోటల్సుకు మేజువాణీలకుఁ బోవుటకును సొమ్ములేనప్పుడు తన భార్య మెడలోని మంగళసూత్రమును తాకట్టుపెట్టి కాలము గడుపుచున్న యువకులెందరుగలరు? తాఁ గట్టిన సూత్రముఁ దానే విప్పుట తప్పుకాదుగాని గుప్పుటకును విప్పుటకును వీలగునట్టి సూత్రము కట్టదేగాని యాత్మకెట్లగును? ఇందువలన మీరు నాకు మిత్రులుగాని నాథులుగారు. వట్టి బడాయివలన లాభమేమి?

సూత్ర—"అతివ" యను పదమున కతిగా వాగునదియని యర్థము నీ యందు బూర్తిగా వర్తించినది. పైగా "నోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు" నీకు జదువుకూడ దాపరించినది. "కలికీ!

నా యెముకలన్నీ కొఱికీ" యని నన్ను బాధింపుచున్నది. నీ వెన్ని పోకళ్లైనను పోగలవు. ఈ యెడ నీ బుద్ధి చతురతలు చూపుము. చూచెదఁగాక; ఈ సభ్యులలో:-

సీ. షట్పన్న భాషలఁ • జదివినవారలు
దేశాటనముసేయు • దిట్టరులును,
నూతనవిద్యల • ఖ్యాతిగాంచినవారు
వేష శతంబులు • వేయువారు
గీర్వాణభాషలఁ • గీర్తిఁగాంచినవారు
గ్రాంథికమం దిచ్ఛ • గలుగువారు
సాంకర్యభాషయే • చాలునంచును వాద
ములుచేసి బిరుదుల • బొందువారు

గీ. స్నానసంధ్యల మఱగిన • ఛాందసులును
కాఫీ, టీ, త్రాగునట్టి నా • గరికజనులు
లోక నాటకమాడు సు • శ్లోకులెల్ల
నిందుగూడిరి జూడుమా • యిందువదన. 3.

యందర మెప్పించు సామర్థ్యము నాయందు గన్పట్టదు. నీ సహాయ మపేక్షించి నిన్ను వడిగాబిలిచితిని. ఏ నాటక ప్రదర్శనమున వీరినందరిని నానందింప జేయగలుగుదునో యని డెందం బాందోళన మొందుచున్నది.

నటి—నాథా! మరచితిని. మిత్రమా! ఈ మధ్య వల్లూరి శ్రీపద్మనాథరాజుగారిచే వ్రాయబడిన చంద్రికళ యను నూతన నాటకమే మనకు శరణ్యము. ఆకవియు నన్నివిధముల కవిత్వము వ్రాయగలడు. యీనాటకమందు ప్రత్యేకముగా,

సీ. గణయతి ప్రాసల • ఋణముల నందంద
విడని మార్గము జూపె • విడిచి చూపె

సాంకర్య భాషయే • సాధుశైలని వ్రాసె
గ్రాంథికంబును గూడ • కలతఁబఱచె
పరభాషలకు గల • పరపతి జెడదీసె
నందంద సంస్కృతం • బలవరించె
మిశ్రమ భాషకు • మేల్కట్టు సవరించె
నర్థంపు లేవిడీ • లందులేవు.

గీ. ఇట్టి గ్రంథంబు రక్తిని • గట్టినట్టు
కాళిదాసుని కవితయు • గట్టదుసుమ
కాల భేదంబునకు దగు • కవి యతండె
"వన్సుమోర"ను మాటలే • డ్యాన్సుజేయు. 4.

సూత్ర—బాగుగా జ్ఞప్తికి తెచ్చితివి. ఇక్కడకే యాలస్యమైనది. తత్క్షణమే పాత్రల నలంకరింప నుత్తరవొసంగి కాలానుగుణ్యముగా గొన్ని పద్యముల బాడుము.

నటి—చిత్తము (పాత్రధారులారా! రెడీ ప్లీజ్! ప్రాంప్టరులారా సిద్ధముగా నుండుఁడు) పాడుదునా?

సూత్ర—ఇంతకన్ననా!

నటి—

సీ. ఇష్టార్థములకున్నె • కష్టార్జితము లేక
పూర్వార్జితము ఖర్చు • పుచ్చువారు
సతుల గొనంగ వ • సతుల నమ్మియు భార్య
నీడ్చి సానికి పుస్తె • లిచ్చువారు
చదువు సందెలలోని • చవిమెఱుంగకయున్న
వేషము లెన్నియో • వేయువారు
సానమ్మ తగులంబు • దానమ్మ జగడంబు
సరకుఁజేయక వెంటఁ • దిరిగి తిరిగి

సాని ధనంబెల్ల • చనువున గ్రహియించి
రమణి నెత్తిని పేడ • రాయువారు

గీ. నగుచు బహువిధ కుటిల దు • ర్గాంత కపట
వేషభాషల దుర్గుణ • విభ్రమముల
బూని యబలల బాధించు • పురుష వరుల
మించు నెఱజాణ లిపుడుద • యించినారు. 5.

సీ. అబల ముఖంబున • కందంబు మీసంబు
పురుషునకును పేడి • మూతి సొగసు
నెలతకు వాల్జెడ • నీటిచ్చు గోటిచ్చు
గుత్తిగా ముంగురుల్ • కత్తిరింప
పురుష సింహుండును • ముఖమున వ్రేలాడు
క్రాపు గల్గిన చాల • ఘనత గాంచు
పరదార యన్నను • పరపూరుషుండన్న
నానందమాగద • నందఱకును

గీ. సవరములు, ఫేసు పౌడర్లు • సబ్బులెన్నొ
సెంట్లు, హేర్నెలు, తైలముల్ • సిగలు ముడువ
బ్రూచ్చిలును, పిన్లు, నింగ్లీషు • బూట్సుజూడ
సుమశరునకును నూతనా • స్త్రముల బోలు. 6.

సీ. విరిబోఁడి తల సదా • విరియబోయకయున్న
సుడివడ సబ్బుతో • గడుగకున్న
పూబోఁడి సిగనిండ • పూలజొన్పకయున్న
సెంటునూనెల తల • యంటకున్న
అలరుబోఁడికి బట్ట • తలలేక నెరికురుల్
కురుచలౌ నునుసిగ • కుదిరెనేని

చిగురుబోఁడియుచాల • చింపిరిగంపయై
మగనివేధించుట • మానుకొన్న

గీ. యెంతహాయి! యెంతదీపన! • యెంతశోభ
గలిగియుందురు నాగర • కాంతలపుడు
విదితమైనట్టి దేశీయ • వేషములను
విడచియున్నారు కటకటా • వెఱ్ఱిలగుచు. 7.

సూత్ర—ఆహా! యేమివర్ణనము! ఆడువారలంతటి సమర్థలా. అయిన కతయే భేదించునుసుమా (తెఱవంకఁ జూచి) పాత్రిలు సిద్ధముగా నున్నవి. తినుబండములు మించిపోవుచు. పోదము పద. (నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన.



శ్రీరస్తు.

చంద్రకళ

ప్రథమాంకము.

రంగము:—ఉద్యానవనము.

[చంద్రికళ, మేనక ప్రవేశింతురు.]

చంద్ర—చెలీ! మేనకా! నేటిదినమున విశేషమొక్కటి జరుగనున్నది. మన స్నేహితుఁడగు స్వార్థచంద్రుఁడు, జయంతుడను యువకుని నియ్యెడకు దోడ్తెచ్చును. నీవును నృత్యము చేయుటకు సిద్ధముగా నుండుము. తదనంతర విచిత్ర మరయుదువుగాక!

మేన—దీన క్రొత్త యేమియును లేదు. నీవను దినమును చేయుచున్న పని యదియే కదా!

చంద్ర—కాదు. కాదు! ఈజయంతుడు సకల విద్యల నభ్యసించి వారాంగ నామణుల ముఖము చూడనని ప్రతిన పట్టినవాడు. కోటీశ్వరుని కుమారుఁడు. యీతని నెట్లయిన వలలో వేయగలిగితినా, నాకింక నీవృత్తి యవసరములేదు. నీవుమాత్రము జాగరూకతగా నుండుము. మనము సంసారులవలె నించుక సేపు నటింపవలయును.

మేన:—మంచిది. నీకు సహాయమొనర్చుటకంటె నాకు ముఖ్యమైన పనిలేదు. కాని నాబుద్ధికిఁ జూడ మన వృత్తి కడుంగడు హేయముగా గాన్పించుచున్నది.

చంద్ర:—అట్లనకుము. మన వృత్తియందలి లాభ మేవృత్తియందునులేదు. సంవత్సరముల కొలదినే వాణిజ్యమో, సేద్యమో యుద్యోగమోచేసి కూడఁబెట్టిన ధనమెల్ల నొక్క నిమేషమున నపహరింపఁగల శక్తి మన వృత్తిలోఁగాక మరి యేయితర వృత్తులయందుగలదు? నాసంగతి యంతయు నీకుఁ దెలిసియేయుండునుగదా! అయినను,

సీ. వగలాడి నగుచునేఁ • దగు మాయలను బన్ని
సొగసులు గుల్కుచుఁ • జొక్కఁగలను
పగవాని నైనలో • పలివైరమును దాఁచి
దొంగనేస్తము జూపి • లొంగదీతు
నేక పత్నీవ్రతం • బేడ్చెదమనువారి
గుక్కలగాఁ జేసి • నిక్కఁగలను
పైక మిమ్మనలోనఁ • జీకాకుపడువారి
ధనమెల్ల దోచి ని • ర్ధనులఁ జేతు
గీ. నెప్పటికి దగుమాటల • నప్పుడాడి
కులసతుల కొంపలనుగూల్చు • గుణములందు
"గోల్డు మెడలిస్టు"నైన నా • కొఱకువచ్చు
సరసుడెందైన బోవునే • సఖియచెపుమ. 8.

సీ. క్రీఁగంట నేఁజూడ • గిఱ్ఱున దిరుగక
తనదారి జనఁగల • చెనటి యెవడు?
ఎలమావి చిగురునా • నలరారు నాచేయి
బట్టిన విడఁగల • జెట్టి యెవడు?
రాగనై పైఁబడి • కౌగలించిన యంత
నాలిని విడని వే • దాంతి యెవడు?

ముచ్చటమాటల • మురిపెంబు గొలుపంగ
గలదెల్ల నీయని • ఖలుఁడెవండు?
గీ. వింతవేషంబులెన్నియో • వేయనేర్చి
వలపొకింతయులేక నే • న్వలచినట్లు
సొక్కిసోలుచు మక్కువఁ • జక్కజూపి
ధనముకాఁ జేతుగద విటు • లనుగలంచి. 9

ఆహా! యేమి నాప్రభావము!

సీ. వెర్రిబాపడునన్ను • వెంగలియైనమ్మ
క్షత్రియుండొక డిచ్చె • స్థలమునెల్ల
పిచ్చివైశ్యుడుమేడ • ప్రీతితో గట్టింప
విష్ణుపదజుడుతోట • వేసిపెంచె
తురకబిడ్డ డొకండు • పరమాదరముసేయ
బట్లరు కోర్టను • పదిలపరచె
విద్యుల్లతాదీప • వితతి పంచముడీయ
పింజారి యొక డిచ్చె • నిఁజనులను
గీ. జాతిమతభేదములు మాని • సర్వసమత
దిరుగగలశక్తి నాయందు • దిరము పడుట
నిందరను త్రోసి వలపున • నిన్నివస్తు
వులను గైకొంటి చిటుకలో • పలన జూడ. 10

స్వార్థచంద్రుండును వచ్చు సమయమగుచుండెను. కావున గిలికించితంబు లొలికెడి పలుకులచేఁ జులకనగాఁ దిలకించెదగాక!

మేన—చెలీ! ఎవ్వరో యిరువురు యువకులా బాటను విచ్చేయుచున్నారు చూడు.

చంద్ర—(తలయెత్తిచూచి) ఆఁ వారే! ముందు నడచువాడేగదా స్వార్థ చంద్రుఁడు, వెనుక వచ్చువాడే జయంతుడు. ఆహా!

ఏమి రూపవంతుడు! నవయౌవనమాతని ముఖమున పొంగి పొరలుచున్నదే. నావంటి కఠినచిత్తురాలినిగూడ వలపించుచున్నది. హృదయమా! నీయందలి కఠినత్వమును జూపుటకిదయే సమయము చెలీ! ఆవీణ నిట్లిమ్ము పాడుచుండెదను. భక్తిరస ప్రధానంబులగు కృతులనే బాడెదను సుమా! (వీణ వాయించుచు పాడుచుండును.)

(జయంతుడును. స్వార్థచంద్రుడును బాటవెంబడి వచ్చుచుందురు.)

జయం—మిత్రమా? ఈబాట యేయూరు బోవును. ఇది యుద్యానవనప్రాంతము. ఈవన మేపుణ్యాత్ములదో! కడు రమణీయమై యున్నయది. ఇంగ్లండు అమెరికా, ఫ్రాన్సు మొదలగు పశ్చిమ దేశములనుంచి రావించిన క్రోటన్సు, చామంతి పూలు, గులాబిపూలు లోనుగాగల వెన్నియోగలవు. ఇదియంతయు మిక్కిలి "అప్టుడేట్"గానున్నది లోనికిబోయి యీపూవుల చెట్లజాతులు కన్నులపండువగా నాలోకించి, సౌరభ మాఘ్రాణించి ఫలజాతుల రుచిజూచి వచ్చుటకు వీలుగలదేని జన్మ సాఫల్యమగునని తోచుచున్నది.

స్వార్థ—పంచేంద్రియములలో మూడింద్రియములను మాత్రము సుఖపెట్టెదనని చెప్పితివిగదా! తక్కిన త్వగింద్రియమునందును కర్ణేంద్రియమునందు నింతవిరక్తియేల.

జయం—నీవెప్పుడిట్టి నర్మవాక్యములనే యాడెదవు, త్వగింద్రియ సుఖమన సామాన్యముగా స్త్రీసంబంధ సౌఖ్యమనియేగదా నీయభిప్రాయము. నాకు సంగీతమందెంత పాండిత్యమున్నను వారకాంతల ముఖమెన్నడు జూడనని ప్రతిన బట్టితినిగదా సంగీతమైనను వారాంగనల వలన వినకు. అందువలన కర్ణేంద్రియ సుఖమైన నరుదుగా దొరుకుచున్నది

స్వార్థ—ప్రతిదానికిని అనుమానమును, విపరీతార్థములు దీయుటయు నీకలవాటయినది. త్వగింద్రియ సుఖముమలయ మారుతమువలన కాకూడదా! శ్రోత్రేంద్రియ సుఖము హాయిగొల్పు పక్షుల మృదు మధుర స్వనమువలనకా రాదా!

జయం—అను కొనినట్లే గంధర్వగానము!వంటి గాన మెచ్చటనుండియో విన వచ్చుచున్నది. వీణాస్వరమేదో గాత్రస్వరమేదో తెలియనట్టి స్త్రీకంఠము యొక్క మార్దవమును చక్కగా నిదానించుము. అది వారకాంత కాదుగదా! అయిన నే విననొల్ల; చూచి రమ్ము.

స్వార్థ—(ఇంచుక నడిచి, విని, తిరుగవచ్చి) మిత్రుడా! కాదు ఇచ్చట నొక రాచకన్యక నివసించుచున్నది. ఆమెయు, చెలికత్తెలును యీ మూల కోనలో నొంటరులుగా గానామృతమును వెదజల్లుచున్నారు. నీవీ పొదరింట దాగి సంగీతామృత రసమును కడుపునిండ ద్రాగవచ్చును. నాద బ్రహ్మ మొకరి సొత్తు కాదుగదా! గాలియందు "వైబ్రేషన్సు" "సెటప్" అయిన పిదప వానిని వినుట కందరకు హక్కుగలదు. ఇట్టి సంగీత మింగ్లండు నందున్న యెడల "వైర్ లెస్" వల్ల "బ్రాడ్కాస్టు" చేయబడి లోకమంతయు దాని నేకసమయమున విన బడు నట్లొనర్చియుందురుగదా!

జయం—ఏమి ఆశ్చర్యము.

సీ. ప్రియమిత్రమా విను • వీనులవిందయ్యె
రాలెల్ల గరగెను • నీరుగాను
వీణారవంబుతో • విడదీయగారాని
యబలకంఠంబెంతో • హాయిగొలుపు

భేషు! శభాష హో! ♦ బింబోష్ఠి నీగాన
మమృతమై నామది ♦ నాక్రమించె
నినుజూచు వాంఛచే ♦ ననిమిషత్వంబంది
స్వర్లోకమున నున్న ♦ వాడనైతి

గీ. వేయికన్నులు గల్గిన ♦ వెలది నీదు
రూపుకన్నార జూడగా ♦ నోపవుగద
భళిర నీబోటి యంగనల్ ♦ పదుగురున్న
భూతలంబొక్క స్వర్గమై ♦ పోవునుగద. 11

సీ. పూలసౌరభమెల్ల ♦ పొదువుగా సమకూర్చి
బంగారు రంగును ♦ పదిలపరచి
నవనీతమునగల ♦ నవమృదుత్వముదీసి
మెరుపు తీగెల నుండి ♦ మెరుగుదెచ్చి
వికసితాబ్జంబుల ♦ వెలలేనియందంబు
ముదమున నొక్కెడ ♦ పదిలపరచి
పూర్ణిమాచంద్రుని ♦ పుష్కరత్వము గొని
లావణ్యమును రతీ ♦ దేవినుండి

గీ. దెచ్చి చక్కగ గుమిగూర్చి ♦ విచ్చలవిడి
తనదుపాండిత్యమెల్లను ♦ వినుతికెక్క
జేసె నాధాత యీతన్వి ♦ చిత్రమరయ
ఆహాహా యిట్టి సౌందర్య ♦ మరయగలదె. 12

ఉ. సుందరి మందహాసముఖి ♦ జూడగ నామదికల్లజెందెడిన్
గొందలమందు డెందమున ♦ కోరికలుప్పతిలంగ జొచ్చెనీ
యందమునందె సందియము ♦ నందకనిల్చెను నెమ్మనంబునే
మందు; ననంగునాజ్ఞ, శ్రమ ♦ యమ్మెనునింక నుజాగొనర్చినన్ 13

స్వార్థ—(తనలో) తలంచిన యట్లు జరిగినది. జయంతు డీమెయందమందు సాలెపట్టున చిక్కిన కీటకమువలె చిక్కగలడు. చూచెదగాక!

జయం—(తనలో) ఆహా! ఒడలు దెలియక పిచ్చి యూహలుదయించినవి. నేను చదివిన విద్యయొక్క ఫలమిదియేనా? పైసౌందర్యములజూచి, సంగీత ప్రావీణ్యముగాంచి నంతన పరస్త్రీపై మనస్సును బోనివ్వవచ్చునా? మనస్సును మరలించెదగాక (పైకి) మిత్రమా! మనమీయెడ నుండరాదు. పోవుదము. రమ్ము; నాకు వెర్రియూహలు జనించుచున్నవి. ఆసుందరి వారకాంతగా నోపు.

గీ. వారకాంతల జూడనే ♦ వ్రతముబూని
వ్రాలుచేసితి పెద్దల ♦ మ్రోలనకట
ముఖవిలాసంబు వీక్షింప ♦ ముగుదయందు
జారగుణ శంకదోచుని ♦ స్సంశయముగ. 14

స్వార్థ—ఈమె వారకాంత కాదని నానిశ్చయము. కన్యయని నమ్మెదను. కానియడకన్యయైన మనకేమి జారిణియైన మనకేమి. వారకాంత కానంతసేపు జారిణియైనను సంగీతమువినుట కెంత మాత్రమును తప్పులేదుగదా! నీవు సంగీతము విననని వ్రాలు చేయలేదే? మన ఆంధ్రులలో నెంత మంది కలెక్టరీ యుద్యోగము చేసినవారు గూడ వారకాంత ముఖమును చూడమని వ్రాలుచేసిన పిదప వారికి దాసులై యుండిరి. వట్టి పిచ్చి యూహలమానుము. ఇట్టి సంగీత శ్రవణము దొరకుటరిది.

జయం—కానిమ్ము. తనివితీర వినియెదను. (ఉభయులు పొంచి వినుచుందురు.)

స్థలము—ఉద్యానవనము.

(ప్రవేశము. దొంగలు: అహమ్మదు, వెంకడు అను వారలు చంద్రికళవెనుకనుండి హఠాత్తుగా వచ్చి చంద్రికళను మేనకను పట్టుకొందురు.)

వెంకడు:—ఓరి రాచపిల్లా! నీకు దిక్కు లేదు. వస్తువులన్ని వొలిచి పెట్టి నాయిష్టం తీరిస్తే ప్రాణాలతో బోతావు. లేనియెడల నరికేస్తాను. (అని యొక చేతితో కత్తి ఝుళిపించును)

అహమ్మదు:—అరే- రాచోరి బచ్చా- తురకదెబ్బ యెరుగుదువు గదా? నాకీ నగలన్నియు యిచ్చి నన్ను సుఖపెట్టితివా సరే యింటికి పోతావు. లేదా నరకానికి చెలో- జల్దీ వురో (కత్తి తీయును)

చంద్రికళ:—నాకిక దిక్కెవ్వరు. హా! దైవమా. ఎట్టిచావు దెచ్చితివి? ఓకిరాతులారా! నానగల నిచ్చెదను. సంతోషింపుడు. నాశరీరము మీకర్పించుటకు ముందు నేనీ లోకమునే విడుతునుసుమా! రాచకన్యను. మానమును గోల్పోవుదునా!

దొంగలు:—అట్లైన నిన్ను గూడియే నగలను గొనెదము. నీతో సంభోగించుటయే ముఖ్యము. మాయిష్టము దీర్చుము. లేనిచో చావుకు సిద్ధపడుము.

జయం—మిత్రమా యేమి యీ లలనామణి పారమార్థికచింత. ఎట్టి మానవతి. ఇది నిశ్చయముగా రాచకన్నియ గానోవు. ఊరకుండుట క్షత్రియధర్మముగాదు. (పిస్తోలు సవరించి పొదరిల్లు దాటి యురుకును) ఓరీ దురాత్ములారా! కదలితిరేని యీ పిస్తోలున కిరువుర నాహుతియొనర్చెదను. నిలువుడు.

దొంగలు—(మాటలాడక చేతుల నెత్తి నిలువబడియెదరు)

జయం—ఆయుధముల నచ్చట బెట్టుడు (అట్లు చేయుదురు)

(జయంతుడును, స్వార్థచంద్రుడు నుభయులను బంధింతురు.

(స్వార్థచంద్రుడు వారలనీడ్చికొని పోవును. చెలికత్తె పరుగెత్తి పోవును)

చంద్రి—మహాత్మా! నాకీ యెడ ప్రాణదాతవైతివి. నీవు మానవుండవుకావు. కేవలము దయామయుండవగు పరమేశ్వరుడవే. ఏ మహాపురుషుడు స్తంభమున వెలువడి యర్భకుడగు ప్రహ్లాదుని రక్షించెనో, యే సర్వాంతర్యామి కరిమొరవిని పరువిడి ప్రాణదానమొసంగెనో, యే కరుణాపయోనిధి ద్రౌపదికి వస్త్రముల నొసంగి యా క్షత్రియ కన్యమాన రక్షణ మొనర్చెనో యట్టి శ్రీకృష్ణుండవే. నీవు సందియమ్ములేదు ఈ యర్భకురాలగు క్షత్రియకన్య దీనాలాపము లాలించి ప్రాణాపాయ సమయంబున నీ యవతారముబూని వచ్చిన పరమేశ్వరా! రక్షింపు రక్షింపు! నీ కన్న నా కిక దిక్కులేరు. పరమాత్మా! కాచి రక్షింపవే. ఇదె నా యొడలు. నీ పరంబు గావించెద. భయంబున నా శరీరము వడకుచున్నది భయభ్రాంతనై ప్రాణములు విడువవలసినదాననే. నా మనోనాయకుడగు శ్రీకృష్ణుని సన్నిధానమున నాతనిచేతులలో మరణించుటకన్న భాగ్యమేమికలదు. చిత్తమా! శాంతింపుము. జీవాత్మా! కృష్ణసన్నిధానమును వదలకుము? వదలకుము. నారాయణ నారాయణ (అని జయంతుని కౌగలించికొని మూర్ఛ నభినయించును)

జయం—(చంద్రికళను పడకుండ పట్టుకొని భూశయన మాచరించి పైన చేయివేసి ముఖమువంక జూచుచు) ఆహా! ఎట్టివిపరీతము. ఈ కోమలి చెలికత్తె చోరులను నేను బెదరించగనే త్వ

ప్రాణము రక్షించుకొని పరువిడి పోయెను. నా యనుంగు మిత్రుడు పడరాని కష్టములు పడుచు యెట్లనో నా యిర్వురు చోరుల కట్టిపెట్టి "పోలీసువారికి" నప్పగింపగొనిపోయెను. ఇక నే నొంటరిగా నీ కోమలాంగితో నీ యుద్యాన వనమధ్యమున యిట్టి యిక్కట్టుల జూడవలసివచ్చెను. ఆహా! శ్వాసలు మిక్కుటమగుచున్నవి. ప్రాణాపాయము రాదుగదా! పురుషయత్నమేల విడువవలయును. (బల్లపై పసిడిచెంబున గల యుదకము నించుక కంఠమున బోసి ముఖము తుడిచి తల తన తొడపైనిడుకొని) ఆహా! కొంచెము యెగయూపిరి తగ్గినది. ప్రాణభయములేదు. క్షత్రియకులమా! - కన్నియయా - ఏమి యీరూపము - ఏమిదైవభక్తి - ఎట్టిసాహసము -

చ. అన్నుల మిన్న యీ చెలియ • నందరితో సరిపోల్ప రాదహా!
క్రొన్నన బోలు ముగ్ధగద • క్రొత్తగ జవ్వన మంకురించెబల్
మన్ననకుందగున్ భళిర • మానవతీమణీ ముద్దుమోమునా
కన్నుల వందువై యెప్పుడు • గన్పడు హాస విలాస చేష్టలన్ 15

ఏమియీయూహాలు. ఒడలు తెలియని స్థితియందు నాయొడిలోబడియెగాని లేనిచో నేనెక్కడ! ఈ రాచకన్యయేడ! నాకీ దుర్బుద్ధులేల యుదయించవలెను. ప్రాణదాతనగు నేనామెకు తండ్రి సమానుడను కానా! - అగ్ని సాక్షిగా వివాహమైన ముద్దియ నాకు లేదా - పరస్త్రీలపై చూపు నిగుడ్పనని ప్రతినబట్టితినికాదా! హృదయమా కలతపడకుము. నయనములారా! ఈ యెలజూచి మోహపడకుడు.

చ. వలపనుమారుతంబునను • వంచనజేసి కలంచి యీడ్చెదున్
పలుచనయయ్యె ధైర్యము • వివాదముమాసి మనంబుచేకొనన్

వలపుల రాజు నాజ్ఞల శు • భంబులటంచును మూర్ధ్నమందునే
నలమట జెంద లాభము ల • వంతయు లేదు గ్రహించిచూడగన్॥

కట్టా! యేసుక్రీస్తు • పరస్త్రీనిజూడగోరిన నేత్రమును పెరికి పారవేయుమని నుడివెకాదా! మన హిందూమతమునందును, మహమ్మదీయమతమునందును లోకమునగల యన్ని యితరమతములందును వ్యభిచారము మహాపాతకమని చదివియుంటినికాదా! నావిద్య దహింపనా-నాయోగాభ్యాసములు మంటగలుపనా! నాదేశాటనము యొక్క ఫలమిదియా- "అర్థేచ కామేచ-నాతిచరామి" యని నా భార్యకు జేసిన ప్రమాణమున కర్థమాయిది! కానిమ్ము.

క॥ ముద్దియ పైబడి చెక్కిలి
ముద్దిడకను నాదు ప్రాణ • ముండదు చూడన్
కద్దో లేదో పాపం
బుద్దేశము దీర్చి పిదప • యోచింపనగున్. 17

ఒక్క నిమేషముక్రింద నేనీకోమలికి ప్రాణదానమొనర్చితిని. ఇప్పుడు నాకు నేనే ప్రాణదాత నగుచున్నాను. "ఆలస్యాదమృతం విష"మ్మను నట్లాలసించిన లాభములేదు. ఆమె లేచుచున్నది. (బిగి కౌగిటజేర్చి ముద్దిడును.) ఆహా శభాష్ శభాష్. (తెరపడును.)

ద్వితీయరంగము.

స్థలము:—రామశాస్త్రిగారి యిల్లు.

[ప్రవేశము: రామశాస్త్రియు, భార్య శకుంతలయు.]

రామ:—ఓసీ! యీరోజున చేయవలసినదేమిటి.

శకుం—యేమున్నది. తినడం పరుండడం- డబ్బాతసనమా- ఏరోజుకారోజు యెన్నో వేషాలు వేస్తారుగాని సొమ్ముమాత్రం తేలేరు. నేనాఖరికి నావేషం మార్చికొని యేమూసివాయినము

నకో, యే పేరంటమునకో పోయి పదిడబ్బులు తెస్తేకద్దు లేకుంటే లేదు.

రామ—యెంత తెచ్చిపెట్టినా యింతే అంటావుగదా! ఒక విధంగా రామారావని పేరుపెట్టుకొని మీసాలుధరించి సాక్ష్యములకు బోయి, కోడిపందెములవద్ద మామూళ్లుతీసి పోలీసువారికి ముద్దుచేసి సొమ్ము తెస్తున్నానుగదా! రామశాస్త్రి అనే పేరుతో నీటికాసులకు, తిలదానములకు, అపరకర్మలకు బోయి యంత వేదము నాకే వచ్చినట్లు నటించుచూ అగ్రసంభావనలూ, తాంబూలములూ అందుకుంటూ వున్నానుగదా! సాయంత్రం కాఫీహోటల్సువద్ద రాంభొట్లను పేరుతో పొట్లములు కట్టుచూ వలసినన్ని తినుబండములు తెస్తూయున్నానుకదా! దినమునకు పదిరూపాయలు తక్కువ సంపాదించనే. నన్నిట్లనుచునే యుందువు. నీ మాటలతో బనియేమి ?

శకుం—నేనుమాత్రం కూర్చున్నానా! మిమ్ములను పెండ్లియాడబట్టి నాకాస్త చదువు గంగలోకలిసినది. వారమునకు రెండునాళ్ళయినను శుభ్రముగా ముంగురులు కత్తిరించుకొని వాలుజెడ వేసుకొని నీటుగా ఫేసుపవుడర్లు ధరించి జాకెట్టు తొడిగి ఆ గిల్టునగలే అలంకరించుకొని క్లబ్బుకుపోయి యే బాటుమింటనో ఆడుకొనుటకు వీలులేకుండానేవున్నది. సిగ్గు సిగ్గు! యీ జానెడు పొట్టకొరకు మూసివాయినాలట. పెండ్లిముత్తయిదువ పనులట! తద్దినపు పేరంటములట యీలా నానాగడ్డి కరచిగదా పోయినమూడు నెలలలోనూ మూడువందలు మాత్రము సంపాదించి యీనూలుపోచవలంటిగాజులు చేయించుకుంటిని. సరే యింకా నన్నే అంటారా! మీరిచ్చిన వెయ్యిరూపాయలు మా అమ్మకు అప్పుడే ఖర్చుపడినవి. మీరుమాత్రం నాపాలిటి యమదూతవలె మిగిలినారు !

రామ—సీ॥ గ్రహదానము లొసంగ • గను దాతగనుగప్పి
దక్కించి నీకిస్తి • ధాన్యములను
పీనుగపైఁ జేయు • పిండప్రదానముల్
తినిపించి దక్షిణల్ • తెచ్చియిస్తి
నీటికాసులబట్ట • వాటమౌస్థలముల
వేనకువేల్నగల్ • పెకికియిస్తి
సంతర్పణంబుల • నాపటువేళల
పిండివంటల దెచ్చి • ప్రీతినిస్తి

గీ॥ యింక నేనేమి జేతును • నీరజాక్షి
గంగ దిగమన్న దిగెదనో • కంబుకంఠి
నీదు సరదాయు నీయమ్మ • నిత్యఋణము
నాటితో తీరిపోవును • నమ్మునమ్ము. 18

శకుం:—

సీ॥ గైరమ్మ పెనిమిటి • గంగను కలసితే
ముత్తైదువతనము • బోయెనొక్కొ
ధర్మనితోగూడి • దంపతీ తాంబూల
మందిన నెవరేమి • యనిరి చెపుమ
ముత్తైదువలలోన • ముందంజవేయుచు
శుభకార్యముల నామె • చూడనగును.
తలపైన గొడుగున్న • కలదు పిండాకూడు
మగడున్న లేకున్న • మగువ కొకటె

గీ. గర్వపడుటలు మీకది • క్రమముగాదు
నేను లేకను మీకొక్క • నిమిషమయిన
జరుగుటయె కష్టమని నమ్మ • సరసముగను
మాటలాడంగరాదెనా • మంచిమగడ. 19

గణయతిప్రాస విరహిత వృత్తము.

భర్త:—తీరికూర్చునీ యిట్టి యవాచ్యములాడుట న్యాయమ యింతీ

భార్య:—మీదు గుణము నేనెరుగక యాడిన మాటలుకావవి నాథా

భర్త:—పైఁబడి కొట్టుటకా యిటు చేతులుసాచుచు వచ్చెదవతివా

భార్య:—కాదు కాదు మిము కౌగలించగా కోరికబుట్టెనునాథా!

భర్త:—భేష్ భేష్ నీబుద్ధికి మెచ్చితి యల్కమానవే నారీ.

భార్య:—యల్కనాటియా సౌఖ్యమునకు సరియేదియు లేదో నాథా

చింతకాయ బచ్చలాకు • చిచ్చువంటి మిర్చితో
వింతరుచుల మించుపులుసు • బ్రీతికాచి యుంచితిన్
పంతములను మానినాదు • పాకశాస్త్ర పాండితిన్
కొంతయైన జూడరాద • కోమలీ మనోహరా. 20

స్వార్థ:—(వెనుకనుంచి ప్రవేశించి) ఆ ఆ! అపురూపపు పులుసునాకో

రామ:—నాకొకటున్నదా! మీదాకారావడమునకు - పట్టి బడాయిలేగాని క్రియ శూన్యం - చిన్న తనంలో గరల్ స్కూలులో చదువుటచే వంటకూడా చేతగాదు. పైవేషము లేగాని యీమనిషి యెందుకూ పనికిరాదు.

స్వార్థ:—అట్లనుట తప్పు. శకుంతలను మించిన రూపవతి - విద్యావతి లేదుసుమా - ఆమె యంత పనికివచ్చు మనిషియు లేదు.

శకుం:—మీమాటలకేమి! వీలా?చాలా యెప్పుడు ఆలాగేఅంటారు

రామ:—భోజనపు వేళ. ఏమింత తొందరగా దయచేసినారు. దయచేసి కూర్చుండుడు

స్వార్థ:—మీతో కొంత ప్రియివేటుగా మాట్లాడవలసి యున్నది.

శకుం:—నన్ను పొమ్మన్నమాట కాబోలు! స్వార్థమేగాని పరార్థమక్కరలేదా! చూచెదను. అర్ధాంగిని నన్నెట్లు పొమ్మనెదరో మీయిరువురు స్నేహితులై చేయు గుండగములన్నియు నేనెరుగనే యెరుగుదును. పొమ్మనెదరా

రామ:—నీవుండుటకేమీ యభ్యంతరము లేదుగాని నీవుపోయి భోజనము సిద్ధముచేసి యుంచుము. ఒకచోటకు బోవలయును.

శకు:—అట్లనేచేసెదను. పురుషుల లక్షణమే యిది. స్వార్థచంద్రుడు గారూ! ఈరోజున నేను కాచిన పులుసు రుచిమూచి పోరా.

స్వార్థ:—అట్లనే భోజనము జేసెదను. సిద్ధముగా నాకు బయటవడ్డించండి. యిప్పుడే పోవలయును.

(శకుంతల నిష్క్రమించును)

రామ:—ఏమయినది. ద్రాయను పారినదా?

స్వార్థ:—మీరు ప్లానువెయ్యడం సాగకపోనవసమున్నా. అనుకున్నట్లు రాజు కట్టులో ప్రవేశించినాడు. తోసిరాజన్నాను.

రామ:—ఆహా! ఎంత వాడవయ్యా!

స్వార్థ:—నేటికి మూడు నెలలైనది. చంద్రకళ మందిరముననేయుండిపోయినారు. యితరులతో మాటలైన నాడుటలేదు. చంద్రకళ ప్రథమమున నాతని వలచినట్లభినయించి యాతనికి తనపై మక్కువ కుదిరిన పిదప తానొక వారకాంత పుత్రికననియు తన తండ్రి క్షత్రియుండగుటవలన రాచకన్నియననియును స్పష్టముగా జెప్పినది. ఏమయినను సరియే. చెట్టబట్టితిని వీడనని బాసచేసి యామె గృహమునందే స్థిరముగానుండుటకొప్పుకొని యున్నవాడు. యాతని పేర బ్యాంకిలో లెక్కలలో నాలుగు లక్షల రూపాయిలున్నవి. అతని తండ్రి బలవంతుడు కోటీశ్వరుడు. ఆతడు ప్రయత్నించి జయంతుని తీసుకొని వెళ్లక పూర్వమే మన మూసామ్ము కడతేర్చవలయును. నీవేమి సలహా జెప్పెదవు.

రామ:—అంతయు నొలిచి చేతపెట్టిన తినుటకష్టమా! గుటుక్కుమనిపించెదను. మనము భోజనముచేసి వత్తము.

స్వార్థ:—నాకు బయటను మీకు లోపలను వడ్డింపుమని చెప్పాడు. కాళ్లతడి ఆరకుండగనే భుజించిపోదము. ఇంతట నాయోచన కుదురును బ్యాంకి లెఖలోనుంచి సొమ్ము తీసుకొనుటకు అసలుబుక్కుయెక్కడనున్నది?

స్వార్థ:—ఇదిగో! వడ్డీ నిమిత్తము బ్యాంకిలోనుండిపోయినది. ఉత్తరము పుచ్చుకొని తెప్పించినాను. బ్యాంకిలో నాకు సొమ్ము యివ్వరు. మొన్న యేజంటును దగాచేసినాననే కేసు నాపైన వచ్చినది మొదలు నన్ను బ్యాంకికి రాకూడదని వుత్తర్వుచేసినారు. నిన్న పంపుటకే వచ్చినాను.

శకుం:—(ప్రవేశించి) ఉభయులకు వడ్డనచేసినాను రావచ్చును.

(అందరు నిష్క్రమింతురు)

రంగము:—లోనియిలు.

(స్వార్థచంద్రుడు బయట సావిడిలో భుజించుచుండును. శకుంతల పులుసు చేతబూని చక్కగా వేషము వేసుకొని వచ్చును.)

స్వార్థ:—మీఆయన భోజనము యేమట్టుకు వచ్చినది.

శకుం:—చాలా భాగముకావచ్చినది. పులుసు వడ్డించనా! చూడండి యెంతబాగుగా కాచితినో.

స్వార్థ:—సరే (వడ్డించును) మారాజులకు వడ్డించునపుడు బాగుగా వంగి వడ్డించవలెను. చినుకులు బట్టమీద పడతాయండి. (బాగా ముఖముదగరగావంగి ముసిముసి నవ్వులతో వడ్డించును. స్వార్థచంద్రుడు ముద్దిడును)

శకుం:—ఛీ ఛీ యెప్పుడుపడితే అప్పుడేనా.

స్వార్థ:—పులుసులో పంచదార వేసినావుకావు. ఆలోటు తీర్చికొనవద్దా!

శకు:—మగవారిని నమ్మరాదు.

స్వార్థ:—ఇదిగో నమ్మకము:-(పెద్దకాసు చేతబెట్టును)

శకు:—ఇది మామూలు కాసేగదా.

స్వార్థ:—ముద్దుకు యిదిగో (మరియొక కాసిచ్చును)

శకు:—మరి ఆదరించి భోజనము పెట్టినందుకో

స్వార్థ:—సరే యిదిగో! (మరియొక కాసునిచ్చును)

శకు:—మరి పులుసు చక్కగా కాచినందుకో!

స్వార్థ:—ఇదిగో (మరియొకటిచ్చును)

శకుం:—సాయింత్రం బ్యాటుమింటనుకు పోవలయును. బనారసు చీర కావలయును.

స్వార్థ:—చంపకు (ఇవిగో ఇంక నాలుగే మిగిలియున్నవి పుచ్చుకో)

రామ:—శకుంతలా! శకుంతలా!

శకుం:—వచ్చె. వచ్చె. యీదిక్కుమాలిన గుమ్మము తగిలినది.

తృతీయరంగము.

[చంద్రకళ సౌధాంతరము ప్రవేశము:—విదూషకుడు.]

విదూ:—హే సభాసదులారా! సూత్రధార్ సాహేబ్ జీ అస్మత్ప్రభుండగు జయంత మహారాజును ప్రభ్వీరత్నంబగు చంద్రకళయు నిరంతరమన్యోన్యాను రాగమునను, సంతతాహ్లాద జనకంబులును మనోవికాస హేతువులును, ఆయుర్వృద్ధికరంబులును, సకలరోగాచల కులిశధారలును పరదేశ జనితంబులును సకల పాపహారంబులును నగు బ్రాంది, విస్కీ, షాంపెయిను మొదలగు నమృతతుల్య రసధారాపానంబులవలన

మిక్కిలి మక్కువల పెక్కు దినంబులు గడపిరి. చంద్రికళ దన జన్మవృత్తాంత మెరింగించి తానలంకరించిన కులము కళావంత వంశమేయని జెప్పినను నాతడు గాంధర్వ వివాహమునకు సమ్మతించి యామె పదదాసుడై యున్నవాడు. వారకాంతా ప్రభావము వ్రాయబూనిన నంతముండదు. నావశమా! యీ మూడునెలలనుండియు యేమి చతుర్ముఖపురాణములు, ఏమి సిగరెట్లు. ఏమి మత్తుపదార్థములు, ఆహా యెంతటి సౌఖ్యము ననుభవించిరి. నేను పైకి చూచినమే యింత సౌఖ్యాస్వాదన మొనర్చుచున్నాను. ఇకవారి సౌఖ్యమేమని వర్ణింతును. యీనాటకసమాజమును చేరకమునుపొక వారాంగన నాశ్రయించి నాయాస్తికి వీరాంగము కొట్టించినవాడనేకదా! యిప్పటికి నీగణిక కులంబునకు దాస్యముచేయుటయే నాకు కడుంగడు నల్లానము. అందుపలన పొట్టకూటికే యిక్కడ చేరితిని. మిస్ గోదావరి సేలం అను గణికామణి చదివిన చూర్ణిక నొకదాని నీమధ్య గ్రామఫోనులో ప్లేటుచేసిరి. దానికి నేను పఠాంతరమువ్రాసితిని. సంగీతమందలి సరదావల్లనే నాకీగతి పట్టినది. అయిన నాచూర్ణిక నేనుపాడిచూచుకొనియెదగాక. తానుచేసిన పాటపాడుట యెంతహాయి.

—: చూర్ణిక :—

1 తటిత్ప్రభాపుంజ దివ్యవర్ణాంబరధర వారరమణీ విశోభితం
2 నటవిటగాయక చోరచకార జేబుకత్రికైర్నివాసితం
3 మాల, మాదిగ, చచ్చట కన్యకా గర్భశుక్తిముక్తా ఫలక్రియవిక్రయ చాతురీ ధురీణ మదనసాయక నిభాంగనామణిమండితం
4 సర్వార్తి సంభవిత మనోజ్ఞమందహాసం

5 కర్ణనాశికాపుటాధరోష్ట గండభాగఖాదనపారవశ్య సంకట క్రిమికుల సంజాత బాధాసహిత నాయక నాయకీమణి విరాజితం
6 అతిప్రసన్నరమణీయ ముఖారవిందం
7 కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్య, యుక్త దుర్మార్గ తస్కరకిరాతాది సర్వజాతీయ, సర్వమతీయ సర్వపాపీయ సర్వక్రూర కర్మాచరణ కుతూహలమనుజ సింహాసంకులం
8 మణిమయాంగుళీయ చౌర్యసాధన విభూషితం
9 అగ్నిహోత్రదేవతా సన్నిధానాచరణ వివాహప్రమాణ కోటివిధ్వంసమాన ప్రజ్ఞాప్రకాశిత మత్తకాశినీ నివాసితం
10 అహా సుందరమందిరం, అస్మత్ప్రభుద్వంద్వాలంకృతం మజ్జన్మ సాఫల్యకరం సౌధరాజం.

—: పాట :—

ప॥ హాయి హాయి పేకాట । అందమైన పేకాట । అంతకు మించిన నాటలేదు॥ హాయి॥

1 భూమిలోన । భోగమింట । పొంగడొందు పేకాట ॥హాయి॥
2 ఆడితీరుదుర్ । నేనోడితీరుదుర్॥ హాయి॥
3 రన్నోరు । వన్నమోరు । నోమోరు । ముయినోరు॥హాయి॥

(గ్రాండ్ స్పెక్టికల్ బిఫోర్ మి) (తెరలేచును)

రంగము— పేకాట కచేరీ.

(చంద్రికళ, స్వార్థచంద్రుడు, జయంతుడు, మేనక ఆడుచుందురు.)

మేనక:—చెలీ తిరుగ నీవే గెలిచితివిగదా. 40,000 రూపాయలు యొకటే పందెమేనా ?

చంద్ర—నేనూరక వేళాకోళమునకు వేసినపందెము. ఈసొమ్ము నా

నాథుని యొద్దనుండి గైకొనియెదనని యనుకుంటివా.

స్వార్థ—జయంతుడంత ఆడితప్పువాడా! వేళాకోళమేమి ఇచ్చితీరును. తర్వాతనా నీయిష్టము— ఆయనయిష్టము. ఎవరి కెవరిచ్చుకున్నను సరియే.

జయం—(చిరునగవుతో) ఇచ్చుటకు వేసినపందెమేగాని వేళాకోళమునకు వేయలేదు. తలనొప్పిగానున్నది. కొంచెము చల్లగాలిలో తిరిగివచ్చెదను. (సిగరెట్టు అంటించి బయటకు వచ్చి పచారు చేయుచూ నిట్లు చదువును)

మ. వరుచెండాడరు వానినెమ్మనము నొ • వ్వంబల్క రొక్కప్పుడున్
మరు పొక్కింతయు లేక నాతని సు • ఖంపంజేయులే జన్మకున్
పరమార్థంబను నమ్మకం బలర బ • ణ్యస్త్రీలు సామాన్యలే
పరమాహ్లాద కరంబులై వెలయవే • వారాంగనాస్నేహముల్ 22

మ. కరుణా సాంద్రములంచితంబులు సదా • కల్యాణ సంధానముల్
తరుణోపాయము లా గృహాటవినినిం • దల్ బొందియప్పట్టునన్
దరిలేకంజరియించువారలకిలన్ • ధర్మార్థమోక్షంబులౌ
పరమాహ్లాదకరంబులై వెలయవే • వారాంగనాస్నేహముల్. 23

మ. తరుణోపాయము సౌఖ్యజీవన విశు • ద్ధప్రాప్తికిన్ మూలమౌ
నరయన్ ద్వంద్వములన్ త్యజింపదగు నా • యాసంబులేనట్టి త్రో
వరహిన్ వేశ్యలపొత్తు దానికొరకున్ • బ్రహ్మాదులున్ గోరరే
పరమాహ్లాదకరంబులై వెలయవే • వారాంగనాస్నేహముల్. 24

మ. మరలున్ మానసమన్యసంగములవే • మారున్ తగన్ వీడుచున్
స్థిరతన్ జెందుచునిల్చు వేశ్యయెడ తా • చిద్రూపమున్ గాంచిన
ట్లరయన్ శోకములేని తావదియె • యేలాదుఃఖసంసారముల్
పరమాహ్లాదకరంబులై వెలయవే • వారాంగనా స్నేహముల్. 25

మ. పరమాన్నంబునుమించుమాధురియు నిష్కాపట్యంబు నాబుద్ధియున్
మరణాంతంబగు ప్రేమయున్ సఖులచే • మన్నింపులున్ మెప్పులున్
బురణించుంగద వేశ్యపొత్తమరఁగా • పుణ్యాత్మలీయంగనల్
పరమాహ్లాదకరంబులై వెలయవే • వారాంగనాస్నేహముల్. 26

విదూ—(చెవియొగ్గి వినుచు) ఆహా! ఎంతతీపిగానున్నది. ఇది నిమిషములో చెడునుగదా!

సీ॥ సంసార జీమూత • సంఘంబువిచ్చునే
యిల్లు వాకిళ్ళమ్మి • వెళ్ళబడక
తాపత్రయాభీల • దావాగ్నులారునే
సంకటంబులమేను • సగముగాక
సర్వంకషాఘౌఘ • జలరాసులింకునే
ధనలేశమెడలి ని • ర్ధనుడుకాక
ఘనవిపద్గాఢాంధ • కారంబులడగునే
సంసారమెల్ల నా • శనముగాక

తే. గీ. నిరుపమాపునరావృత్తి • నిష్కళంక
ముక్తినిధి గాన వచ్చునే • పూర్వపుణ్య
వశత వేశ్యల యనురాగ • వార్ధిబడక
తామరస గర్భునకునైన • తలచిచూడ 27

మేనక:—(రహస్యముగా) ఔషధము బాగుగా తలకెక్కినది. తలనొప్పికూడా వచ్చినది ఆ పద్యము లాలించుము.

చంద్రి:—ఎప్పుడూ యిట్టి పిచ్చిమాటలనే యాడెదవు. ధనార్జనోపాయములెట్లనికొనియెదవు. ఇంక నొకగ్లాసు సిద్ధపరుపుము. చెక్కునిప్పుడు సంతకము చేయించవలెను.

మేనక—సరే.

స్వార్థ—ఏమి టక్కులాడివే. నేను రామశాస్త్రుల్లుని చెక్కు మార్చుటకు సిద్ధపరచియేవచ్చితిని. అతను వచ్చుచుండును.

చంద్రి—మీకు నేను చెప్పవలెనా-యీవిద్య మీకు నేర్పినది కాదా!

(జయంతుడు ప్రవేశించుచు. మేనక షాంపెయిన్ గ్లాసుల నందిచ్చును. అందరు త్రాగుదురు)

(ప్రవేశము :— రామశాస్త్రి.)

స్వార్థ—దయచేయండి శాస్త్రిగారూ నమస్కారము.

రామ—చిత్తము రాజద్వారే, రాజముఖే, సర్వదా దిగ్విజయమస్తు. దీర్ఘాయుష్యమస్తు (కూర్చుండును)

స్వార్థ—మిత్రమా! యీతడే నేనుచెప్పిన శాస్త్రిగారు మంచిమోతుబరు. న్యాయమార్గస్థుడు. మనకు బ్యాంకినుండి సొమ్ముతే న్నాడు.

జయం—అట్లయిన నిదే చెక్కునిచ్చుచున్నాడను. 40,000 తెచ్చి నామనోహారిణి కిమ్ము (చెక్కునిచ్చును.)

చంద్రి—నాకాద్రవ్యమువలదు. నవ్వుటాలు పువ్వుటాలు చేసిదరా! వేళాకోళమునకన్న మాటలు నిజముచేస్తారా!

జయం—అన్నమాట నేనుతప్పను.

రామ—మహారాజా! అలావుండవలెను. ప్రతిన. బలిచక్రవర్తి రాక్షసుడుకూడా, "తిరుగన్నేరదు నాదుజిహ్వా వినుమాధీవర్యా వేయేటికిన్" అనెను. ఏలినవారు కేవలం దానకర్ణులే. దధీచి శిబి మొదలగువారు కూడ తమనుబోలరుగదా! తమదర్శనము ఈదినమెట్టి సుదినము.

జయం—ఇదె చెక్కువ్రాసితిని సొమ్ము కొనికమ్ము.

రామ—చిత్తము (నిష్క్రమించును) [తెరపడును.]

చంద్రి—చెలియలారా పూవులగోయుదమా, జయంతుడు నిద్రించుచున్నారు.

మేనక—నీయసమాన ప్రభావము చూచినకొలది మేరలేనట్లు కనిపించుచున్నది. ఎన్నిమందులు నేర్చితివి. నిద్దుర పుచ్చగలవు మత్తుగలిగించగలవు కుక్కలవలె నాడించగలవు నీపదదాసులుగా నెట్టులెందర జేసితివి. నిష్కారణముగా 40,000 రూప్యములు దొంగ ఆట నాడి లాగితివిగదా. దీనితో 3 నెలల యీమధ్య 2 లక్షల రూప్యములు గడించితివే నీసమానులెవరు. హా! ఆశ్చర్యము !! మహదాశ్చర్యము !!! నీవాగ్రహించినను సరియే గాని నామనసిట్టి పనులకు జొరదుసుమా. నిజమైన ప్రేమలేనిది నేనెన్నడును, ప్రేమగలయట్లు నటింపజాల.

చంద్రి—చెలి నీమాటల యందర్థములేక పోలేదు గాని యీయనిత్య ప్రపంచమున ప్రేమయననేమో మాత్రము నాకు తెలియదు. నిజమగు ప్రేమ యెవ్వరికిని గలుగదు. కలిగినను నిలువదు. నిలచినను యన్యోన్యానురాగ ముండదు యౌవనమున కనుగప్పి మోసపోవుటలు మదనవికారమునకు లోనై పిచ్చిపనులసేత-తన శరీర మితరుల కర్పించుట మొదలుగాగల పనులు కేవలము బుద్ధిహీనతనే సూచించును "కామిగాక మోక్షకామిగాడు" అని కొంత కాలమున మోహోద్రేకమున సంచరించినగాని ఆ మెగుపు తగ్గి మోక్షమున శాసించదు మన వర్ణమున కామియగుట యుండదు. చిన్నప్పటినుండి యుగ్గుబాలతో నేర్చిన విద్యయే యదిగదా అభినయశాస్త్ర మెందుకు పుట్టినది. అంతలోన నేర్చునప్పుడే ప్రేమ ముఖమునందు చూపు శక్తి నొసగుటకేగదా! అది మనకెందుకు నేర్పిరి. విటులయొద్ద నిజమగు నాటకమాడి

ధనము గ్రహించుటకేగదా! యెంత వెఱ్ఱిదానవు మేనకా.

శకుంతల—నీవు చెప్పిన దంతయు సత్యము పతివ్రతాత్వము కడుంగడు పుణ్యమని యన్ని గ్రంథములయందును వ్రాయబడి యున్నదిగాని యిదియంతయు పురుషులు వ్రాసినదేగాని స్త్రీలు వ్రాసినవిగాదు. ప్రతిపురుషుడును దొరికినంత మంది స్త్రీలతో సౌఖ్య పడవచ్చునట స్త్రీకట్టి స్వాతంత్ర్యము లేదట ఏమిదుర్నీతి ఇప్పుడు క్రమముగా విద్యావ్యాపకము కలిగిన కొలది యిట్టి దురభిప్రాయములు మారుచున్నవి. స్త్రీకి ప్రేమ యననేమి ధనమే ప్రేమ—ధనమే రూపము—ధనమే సర్వమును— ధనమును మించిన వస్తువు లేదు—ధనము రోగముల కుదుర్చును. ధనము యశస్సు నిచ్చును. ధనము పరలోకమును గూడ నొసంగును. అట్టి ధనమునకై చేయు ప్రయత్నములకు ప్రేమ యననేమి ! జాతియేమి! నీతియేమి! మేనకమాటలు నాకు రుచింపవు.

చంద్ర—నీపూర్వ జన్మములోని దుష్కర్మమున దిక్కుమాలిన బ్రాహ్మణకుటుంబమున బుట్టితివి గాని నిజముగా కళావంత వంశమునే యలంకరింప దగిన దానవు. మన స్కూలునందు చదువుచున్నప్పటి నుండియు నీబుద్ధి నేనెరుగుదును నేడు నీభర్త మాకుచేసిన సహాయమున కిదిగో నీపదికాసులు సొమ్ము. (ఇచ్చును.)

శకుంతల—ఏమి భక్తి! యేమిలోకము! సఖియా! నిన్ను చూడ ముచ్చటౌను.

మేనక—మీమాటలు నాచెవులకు ములుకులవలె నున్నవి. నేనిబోయెదను. జయంతుడు లేచినాడు.

(అందరు నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.

చంద్రకళ

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

స్థలము:—విజయసేనుని మందిరము.

(ప్రవేశము: జయంతునితండ్రి, విజయసేనుడు మంత్రి చతురుడును కూర్చుండియుందురు.)

విజయసేనుడు:—

మ॥ కలదా లోకమునందు సౌఖ్యము మహా • కష్టంబు జీవించుటే
యిలయెల్లన్ దగనేకచక్రముగ హా • యింబొందుచున్ వారకాం
తలు పాలింపగ నెవ్వరడ్డమిక విం • తల్ వీరి కృత్యంబులో
దలదాల్పన్ వలెవీరియాజ్ఞల మహా • సంభ్రంబుతో నిచ్చలున్॥ 28

చ॥ కలరు పరాయిదేశముల • కాంతలు జారిణులెంద రెందరో
బలువగు వీధులే గలవు • పట్టణరాజములందు వారికిన్
కులటలు మానహీనలును • క్రూరమనస్కలు దుష్టబుద్ధులున్
గలిగిననేమి! నీకుసరి • గానగరారిల వారకాంతరో॥ 29

సీ॥ పెడదారులను కూలి • పేరిటబోవుచు
చెడుతిప్పటలనున్న • పడతుకుండ
మగడుపో స్వాతంత్ర్య • మబ్బి దుర్మార్గలో
బాల వితంతువుల్ • పదుగురుండ

నీలాటిరేవుల • నిశ్చింతసరసుల
కోడిగంబులుపల్కు • కులటలుండ
వ్యవహారములజేరి • వావి వరసలుపెట్టి
క్రీతలవలపించు • స్త్రీలుగలుగ
గీ. నలువజేయునె యిట్టియ • నాథకులము
జేసివారల్కిడునోర్కొ • చిత్రమైన
మోహనపువిద్దె లన్నియు • మోనమనక
వారకాంతరో నినుగెల్చు • వారలెవరు 30

చ. ముదమగు జవ్వనంబు మన • మూరగజేసెడి తేనెపల్కులున్
పదుగురిలోన నాట్యమును • పాపమునందలి భీతిలేమియున్
జడతయు జ్ఞానహీనతయు • సౌఖ్యమునందలి ప్రేమమిత్రులా
పదలనుజెంద సంతసము • బావ్యమనీకిపు వారకాంతరో. 31

సీ. దేవళంబుల సదా • సేవజేయగబుట్టు
వారికి వ్యభిచార • వాంఛలేల
భక్తియోగమునందు • భాగమే కొంపలు
గూల్చుసంకల్పంబు • క్రూరబుద్ధి
అన్యకాంతలగూడు • టన్ని దేశములందు
నేరమాగద మన • నీతియేడ
ఆర్య సంతతి వార • మని చెప్పకొన సిగ్గు
గాదె యీ లంజల • కారణమున
గీ. శాసనంబులజేసెడు • సభలయందు
బెబ్బులులబోలి వాదింప • బొబ్బలిడుటె
గాని మన మాతృదేశంబు • కాలిపోవ
చూచి రక్షింపగలవారి • జూడనేను. 32

ఆహా! కలి నాలుగుపాదములను నడచుచున్నది. నా యొక్క పుత్రుడగు జయంతుని దుర్మార్గుడా స్వార్థుడు తేనెబూసిన కత్తివలె

స్నేహముజేసి యింటనుండి లేపి కట్టుజారిణియగు చంద్రికళ మందిరము జేర్చి మూడు మాసములైనది. దాని మందుల లోనూ మాయలలో చూజిక్కి నాకుమారుడు రాడాయెను ఎన్నియో ప్రయత్నము లాచరించితిని ఏమియు లాభములేదాయెను. తుదకు న్యాయస్థానములందు తెలియపరచితిని “లా” లేదని చెప్పిరి. ఆశ్చర్యము, అంత గుణవంతుడు! నామాట కడుగుదాటు వాడు కాడు. అట్టివాడు నాకే యుత్తరము రిజష్టరీ చేసి పంపెనే? మంత్రివర్యా! చూచితివా! నాఆస్తిలో తన పాలు పంచి యియ్యవలెనట! చంద్రికళ కర్పించుటకు తన పేర బ్యాంకిలో వైచిన రెండు లక్షలరూప్యములు చాల లేదు కాబోలు! ఆహా విధీ! ఎట్లు వ్రాసితివి! నాభార్యతిండియు నిద్రయును లేక చిక్కి శల్యమైనది. దాని యవస్థ జూచి యింతకాల మూరకుంటిని. వ్యవహారము ముదిరినది. తొండ ముదిరి యూసరవెల్లియైనది. ఇక నాఆస్తిపైన తనఖాలు బదుల్లు తెచ్చునేమో! వెంటనే మేలుకొనుట మంచిది నాయాస్తి యంతయు స్వార్జితముగాన నాకుమారునకు నాఆస్తియందు హక్కులేదనియు నతనిని వారసత్వమునుండి తప్పించితిననియును వార్తా పత్రికల ప్రచురపరచుటయేగాక న్యాయస్థానముల నర్జీలనిచ్చి గాని నాకు గలది నేను కాపాడుకొనియెదగాక ఇల్లు కాలుతరి చేతికందిన వరకు జూచికొనుట న్యాయమే కదా? మంత్రీ! నీవు వెంటనే బోయి లాయరుతో నాలోచించి యవసరమునకు దగిన పనుల నాచరించి రమ్ము ఇంచుకయు నాలస్యము కూడదు.

మంత్రి—చిత్తము! లేచును.

[ప్రవేశము విజయసేనని భార్య-నీతిమతియు-కోడలు-చంద్రమతియు]

విజయ—ప్రాణేశ్వరీ! రాత్రి మన మూహించిన చొప్పున నిదె మంత్రివర్యునంపుచున్నాను. దైవవిధికి మనము చేయతగ్గపనిలేదు

నీతి—నాథా నేనును చంద్రమతియు నీవిషయమై యోచించితిమి. నాయనుంగు కోడలు, యీచంద్రమతి పతివ్రతా శిరోమణి యని నేను మీకు చెప్పనక్కరలేదుగదా తనపతిని తానును తన యన్నయగు భీమసేనుడు పోయి పదునేను దినములలో తోడి తెచ్చెదమనియును, అట్లు తేలేనియెడల తమ చిత్తము వచ్చినట్లొనర్ప వచ్చుననియు గోరుచున్నది దానియభిమతంబొన గూర్చుట నాయిష్టము తామే యోచించి కర్తవ్యమాచరింపదగును.

విజయ—నేనెన్నడు నిదివరకు నీమాట దాటలేదు. అట్లనే జేయుము మంత్రి వర్యా ప్రస్తుత మాగుము. పోవలదు.

చంద్రమతి—కం. మామా పక్షములోపల
నామానిని గర్వమడచి • నానాథుని నే
నీ మందిరమును జేర్చెద
వేమరినటు జేయకున్న • విడతునసువులన్.

విజయ—అమ్మా! అట్టి పట్టుదలనేల వహించెదవు. నిన్ను మేనరికముజేసికొన్న నాటనుండియు నొక కుమార్తెవలె భావించుకొనుచుంటిమి యీమూడు మాసములనుండియు నీవలననే మాకు దుఃఖోపశమనమగుచున్నది నేనొనర్ప వలసిన యత్నము లొనర్చి విఫలమనోరథుండనైతిని నీకిది సాధ్యమగునా! అయిన నీమనోవిచార ముపశమింప జేయుటకై పొమ్మంటిని సుఖముగా పోయి రమ్ము మంత్రివరుడు నీకు కావలసి

నంత ధనమొసగును. మంత్రీ! పోయి నామెకు కావలసిన వన్ని యొసగిరమ్ము.

చతురుడు—చిత్తము ఆహా యేమి కాల వైపరీత్యము. తమవంటి మహారాజుకు గూడ నెట్టి యిక్కట్టులు సంభవించినవి శాసనము లింక నెంత బాల్య దశయందున్నవి. రంకుటాండ్ర పొగరైనను తగ్గించుటకు వీలులేని దినములుగదా హా విధీ (కన్నీరు నింపును)

విజయ—ధీరులట్లు బేల పడరాదు. విచారించ నవసరము లేదు నా భార్యయు కోడలును యెంత ధైర్యముగా నున్నారో చూచితివిగదా!

చతురుడు—అందుకుకాదు అందుకుకాదు.

సీ. చిన్నారి పొన్నారి • చిరుతప్రాయమువాడు
నిగనిగ మను మేని • సొగసువాడు
దేశాటనంబున • స్థిరతజెందినవాడు
పూర్ణవిద్యారూఢ • బుద్ధివాడు
కరుణార్ద్రమైన సం • కల్పంబుగలవాడు
పాపభీతాత్ముడై • బరగువాడు
మాతా పితరులందు • మహితభక్తిగలాడు
ఏకపత్నీవ్రతుం • డేమిచెప్ప

గీ. కట్టుజారిణి నొకతె తా • కర్మవశత
గలసి చెడెనన్న నాపగా • గలమె యకట
స్వానుభవమున పరిపక్వ • మైన బుద్ధి
గలిగియున్నను కనుగవ • గారు నీరు.

అందరును కనుల నీరు గార్తురు. (తెరపడును.)

ద్వితీయాంకము—రెండవ రంగము

(జయంతుడు, చంద్రకళ. స్వార్థ చంద్రుడు, మేనక, చెలికత్తెలు డ్రాయింగు రూములో ప్రవేశము.)

జయం—ప్రాణసఖీ! మన "పాల్నీరన్" గులాబి చెట్టు యెంత పెద్ద పూవు పూసినదో చూచితివా! ఉదయము దానిని కోయవలెనని యనుకొంటిని గాని త్రెంపబుద్ధి పుట్టినది కాదు. ఎండకు చాలు మాత్రము పెట్టితిని.

చంద్ర—ప్రాణనాథా! మీరు చూడలేదు మన చేమంతితోటలో నొక్కొక్క పువ్వు 6 అంగుళములు కలదు. తామర కొలకునందలి పుష్పముల మధ్య కొలత 10 అంగుళములు కలవు ఈపుష్ప జాతులన్నియు నీమేనక పెంచుచుండును. ఆమెదే యీప్రజ్ఞ.

[సేవకుడు ప్రవేశించును.]

సే—అయ్యా! రామశాస్త్రిగారు వచ్చియున్నారు.

జయం—రమ్మనుము.

[రామశాస్త్రి ప్రవేశించును]

జయం—శాస్త్రిగారు, నమస్కారము! కూర్చుండుడు.

రామ—దీర్ఘాయుష్యమస్తు. రాజద్వారే రాజముఖే సర్వదా దిగ్విజయమస్తు.

(రామ శాస్త్రి కుర్చీమీద కూర్చుండును.)

జయం—ఏమి విశేషములు!

రామ—విశేషముల కేమున్నది. ఎంత విద్వాంసుడైనను తినుటకు తిండియు కట్ట బట్టయు లేక మాడుచున్నాను.

జయం—అవును. మీరు కవీశ్వరులట! బాగుగా పద్యములు వ్రాసెదరట; నిన్న వింటిని.

రామ—చిత్తము. ఆశువుగా నొక పద్యము చెప్పనా.

చంద్ర—వినవలతును.

జయం—ముఖ్యముగా:-

రామ—

చ. జయజయ సర్వలోక భృగు • శాసనకీర్తి చకోర చంద్రికా
భయ భయ మూర్తి ఖేలన శు • భవ్రతధామ సుకీర్తిశేఖరో
ర్నయన ధురీణ మారుతిమి • రాణ్ణయమూర్తికులావతారణా
ద్యయన కృతాభిలాష తమ • సత్యధురీణ పటుప్రతాపకా!.

చ. చకితచకోరకోరకర • చాకిత కోకితకోకిలాకిలా
మకుట మకూట మా మకట • మాకిట కీకటకీకటోత్పలా
నికట నిరాటకా నికట • నీకట నోత్కట పారితోషసం
నికట మయూరఖేచరము • నీశ్వరదత్త మహా ప్రతాపకా.

జయం—భేష్! గట్టి కవిత్వమే.

చంద్ర—నా కర్థము కాలేదు.

స్వార్థ—పాండిత్యమున్నగాని ప్రౌఢ కవిత్వ మర్థమగునా!

చంద్ర—ఆఁ నా కామాత్ర మర్థముకాదా. ఏదీ చదవండీ!

రామ—యీదినములలో వ్రాయఁబడుచున్న గ్రాంధిక కవిత్వము లర్థమగుచున్నవా? ఇవి యగుటకు—

చంద్ర—ఏమి అన్యాయమయ్యా! గ్రాంధికకవిత్వ మంతనీచమా?

రామ—ఒక్క గ్రాంధిక మననేల? గ్రామ్యమును నట్లే యున్నది. వీరొక దారియు వారొక దారియు దీయుచున్నారు. భాషపాడయే పోయినది. భాషాస్వరాజ్యము వచ్చినది. ఈమధ్య "నభాగ్యసాహిత్యకుసుమావళి" యనుపేర నొక ప్రబంధము

ను వ్రాసినాను. దానికి నాయిష్టము వచ్చిన పోకిళ్లు పోయినఫలమనోరథుడనైతిని. పద్యములలో నొక్కటియు నాదికాదు అయినను "సర్వ స్వామ్యసంకలిత" మని మాత్రము వ్రాసికొనినాను. దాని యంత్యమున గద్యమిట్లు వ్రాసితిని.

ఇది| శ్రీ మద్వాతాపి వంశ పయః పారావార రాకాసుధాకర నదనదీ సముద్రారామారణ్యాది సృష్టిదేవతా కరుణాకటాక్ష లబ్ధసర్వ గీర్వాణ సర్వాంధ్ర, గీర్వాణాంధ్రాంగ్ల గీర్వాణ ఖిశ్రిమాంధ్ర గీర్వాణ నింద్యగ్రామ్యానింద్యగ్రామ్య సాలంకార నిరళంకార వికటావికట నిర్గళ నిరర్గళ కవితాధారా ధురీణ కవి మార్తాండ కవి కుంజర కవి శార్దూల కవి సర్పకవివృశ్చిక కవిరాక్షసాది మహా బిరుదాంకిత సకల సుకవి కుకవి విధేయ రామశాస్త్రి నామధేయ ప్రణీతంబయిన "నభాగ్య సాహిత్య కుసుమాళి" యను ప్రబంధమున సర్వంబు నేకాశ్వాసము.

అందరు—ఛీ ఛీ!! నీ పాండిత్యము మండిపోయినట్లే యున్నది. యీ బిరుదు లెవరిచ్చినారయా! ముండాబిరుదులు.

రామ—ఇప్పుడివియే పనిచేయును. గైగోలు పాడులో శెట్టిగాళ్లు సభచేసి యొక బిరుదు? మండపేట భోగాలొకటి, మొగపేట అగ్నికులక్షత్రియులొకటి, వణక రాయి వంచంగ కోయిలొకటి యీలా యింకా చాలా బిరుదుల నొందినాను. అచ్చగ్రామ్య కవిత్వమేమి! హాస్య కవిత్వమేమి! సంస్కృత కవిత్వమేమి! నా యొద్దనే పుట్టి చచ్చినవి. యీమధ్య నేను వ్రాసిన భావ కవిత్వమునకు మెచ్చి నాకొక బంగారు పతక మొసంగినారు. చదువుదునా!

చంద్ర—ముఖ్యముగా చదువుము.

భావకవిత్వము.

గండుపిల్లి! గండుపిల్లి!
మ్యావు మ్యావు! గండుపిల్లి
పెంటిపిల్లని కాసి పొంచి
పైబడెడు గండుపిల్లి
పిల్లి పిల్లల ప్రాణాల
కిక్కురనక పీల్చేటి
గండుపిల్లి! గండుపిల్లి!
యెన్ని సందుల బెట్టినాను
యెన్ని మూలల దాచినాను
యెన్ని కొంపల ద్రిప్పినాను
యెన్ని కుండల బెట్టినాను
మంచం టాపున బెట్టినాను
నురియెక్కడుంచినాను
యేరి యేరి వెదకి వెదకి
మ్యావు మ్యావు మంత్రం చదివి
యోగ విద్య నభ్యసించి
పట్టి పీకి పారవేయు
గండుపిల్లి! గండుపిల్లి!
భేష్! భేష్! గండుపిల్లి!

స్వార్థ—యెంత నాచురల్‌గా వర్ణించినావోయి! బిరుదమునకు తగినవాడవే! మనమితనికి కవిశునకమని బిరుదిచ్చిన నా గండుపిల్లికిదంకుమగడగును.

[విమల ప్రవేశించును.]

విమల—(చంద్రికళవంక దిరిగి) అమ్మా వంట, సిద్ధమైనది దయచేయవచ్చును

చంద్ర—మంచిది! పొమ్ము

స్వార్థ—(విమల నా పాదమస్తకము పరీక్షించి) యీ హేమలత యెవరు!

చంద్రి—నా క్రొత్తనౌకరు. రాచకన్నియ. భర్తచే విడువఁబడి కులము చెడి తిండిలేక నాయండఁ జేరినది. ఆదరించి కూడు గుడ్డల నిచ్చెదనని నాయింట నుంచితిని. గౌరవనీయురాలువలె నున్నది.

జయం—భోజనమున కాలస్య మైనది. అందరము పోవుదము లెండు. యెవరక్కడ?

[సుబలుడు ప్రవేశించును.]

సుబలుడు—చిత్తము! దేవర యాజ్ఞయేమి!

స్వార్థ—ఈతఁడెవరు?

జయం—ఈతఁడును క్రొత్తనౌకరే (సుబలునితో) భోజనమునకు బోయివచ్చెదము. జాగ్రత్త.

సుబ—చిత్తము.

జయం—(స్వార్థ చంద్రికతో) యీదినములలో కడుపునిండ తిండి లేక విజయ నగరము తట్టునుండి మంచి క్షత్రియ కుటుంబముల వారిట్లు సేవకావృత్తి నవలంబించి బ్రదుకుచున్నారు. చూడుము యెట్టి బలశాలి యెట్టి రూపవంతుఁడు యెంత గతిపట్టి యున్నాఁడో (తెరపడును)

ద్వితీయాంకము—మూడవరంగము.

[విమల ప్రవేశించును.]

ఆహా! సేవకా వృత్తి యెంతకఠినము. ఇంకను పది దినములు కాలేదు. యేమి యీవారాంగన గర్వము ధనమదాంధత అ-

ధికారము నేనెంత యొదిగియున్న నంతకు మించిన "అధాటి టీ" చూపుచున్నది గాని నన్ను నమ్మినది. తన దుశ్చేష్టల నేమియు బయల్పఱుపనని పూర్తియగు విశ్వాసము నాయందీమెకు కుదిరి యున్నది. ఇటుల నమ్మించియేగదా నాకార్యము నేను సానుకూలత పరుచుకొనవలెను.

సీ. నాప్రాణనాథుని • తాప్రాణ సఖునిగా
బచరించి శ్వానంబు • పగిదిద్రిప్పు
విటకాండ్రనని శంబు • వేలు వేలుగ దెచ్చి
చాటుమార్గముల నం • చారమిచ్చు
వగవద్దికలఁ జూపి • తగుమాటలాడుచు
చెడునమ్మకములుట్టి • పడఁగజేయు
పడక టింటికి నగు • పడని మార్గములుంచి
రావించు విటుల ని • ర్లక్ష్యముగను

గీ. మందిరం బెల్ల యెడలను • సుందరులను
దాచ, శైకంప, గాగుంభి • తంబునెరప
మాటలాడంగ తగినట్టి • మార్గములను
వరలుచున్నది నీమెయే • వారవనిత.

ఆహా! నిలువుటద్దము వెనుకనుంచి యాతోటలోనికి మార్గము ఇనుపపెట్టెలోనుండి యా నేలసొరంగము; శయ్యప్రక్కనూ క్రోళ్ళక్రిందనూ, టాపుపైననుంగూడ రహస్యస్థలములే! నాభర్త సాలెపట్టున జిక్కిన కీటకముభంగి యీమధ్య చిక్కినాడుగదా! యేమిబుద్ధి యేమి చేతును; దలచిన గుండె ఝల్లుమనును. ఈమార్గమున బొమ్మని యొక మార్గము జూప నక్లేగిన వానికి మరణమే ధృవమయ్యెంగదా! యెట్టి యుపాయములు! యేమి ధనార్జనా పాండిత్యము.

మ. తలిరుం బ్రాయమువాఁడు రాసుతుఁడు కాం॥ తాయూరకంజిక్కెనీ
నిలయంబందున సాలెపట్టునను బం ॥ ధీభూతమై యార్తిచే
విలయంబందెడు కీటకంబుగతి సా ॥ ధ్వీన్నన్ను వేవీడి హా
కలిగెంధైర్యము చూడు వేగమున నీ ॥ గర్వంబెల్ల పోనాడెదన్

సిగుబ్బెల్ల నాకుజిక్కె నీలోతుపాతులంగన్పెట్టితి. ఇంకనిన్ను నాశనము జేయుట కడుసులభమైన పనియైయున్నది.

[సుబలుఁడు ప్రవేశించును]

విమల—అన్నా! ఎన్ని వింతలు గంటిమి యేమి యీయతివ ధైర్యమేమి రాత్రియొక విటుడు ధనమంతయు తనకొసగి బీదయై బాధింప మొదలిడెనని యాతనికానరక ద్వారము జూపిపోయి మరునాఁడు రమ్మనెను ఆగుమ్మము దాటి మెట్లు దిగగానే వెనుకతట్టు మూయబడినది. ఇరువురు కిరాతుల వంటి నౌకర్లాతని బట్టి చంపి వెంటనే సమాధిచేసిరి. ఇకదీనికి సాక్ష్యము లేదు. ఆమె చిత్తమే యిచట సాగుచున్నది. కట్టా యింక నెంతకాలమిట్టి దుష్కార్యములు సాగనిచ్చుట మనల నేమిచేయునో గదా!

సుబలుడు— నేను నదియే యోచించు చుంటిని. అను దినమును జయంతున కెద్దియో మత్తుపదార్థమును కాఫీయందు గలిపి యిచ్చుచున్నారు. నీవు కనిపెట్టితివా:

విమల—అనుమానించితిని అందువలననే రెండుదినముల నుంచి యానల్లని ఘుద్దను తీసి పారవేయుచుంటిని

సుబలుడు—ఇదియా కారణము. జయంతుఁడిప్పుడించుక తెలివిగా నున్నాఁడు.

విమల—మనమిల్లెంత కాలమజ్ఞాత వాసమనుభవింపవలెను.

సుబలుడు—ఒకటి రెండురోజులు.

విమల—ఏమిచేయుదువు.

సుబలుడు—జయంతుని స్నానపు గదికిని, చంద్రికళ వ్రాయివేటుగదికిని మధ్య గోడకు చిన్న కన్నమును జేసితిని. రేపటిదినమున జయంతుఁడు స్నానమాచరించునప్పుడు ఉదయమున 9 గంటల కామె నెవరితోనైన మాటలాడుచుండును. అది జూపి కొంత మనసు విరచెదను.

విమల—బాగు! బాగు! నేటిదినమున నిరువురు యువకులను సరిగా రేపు తొమ్మిది తొమ్మిదిన్నర గంటలకు దొడ్డిదారిని తనగదిలోనికిరమ్మని నాచేత కబురు పంపినది.

సుబ—సరే! వారి భోజనములైనవి. పోవలెను.

విదూ—టంగ్-టాంగ్-టాంగ్. లయినుక్లియరైనది. ట్రయిను మీాదినుంచే వెడుతుంది. కారపుపూస-పకోడి-కారపు-బూంది బనారస్ ఖాజా.

(తెరపడును)

తురీయరంగము జయంతుని స్నానపుగది.

(జయంతుడు స్నానముచేయుటకు వచ్చి సుబలుడు నీటిని సిద్ధపరచును)

జయం—ఇది "పియర్సు" సబ్బేనా?

సుబ—చిత్రము "పియర్సురోజు"

జయం—సుబలా! నామనస్సున నేమో క్రొత్తయూహలు పుట్టుచున్నవి. చంద్రికళ మరియాద విషయమై నీయూహయేమి?

సుబ—కావలసినంత మర్యాద-విద్యావతి-రూపవతి-మిమ్ముత్రవమ్మినట్టు నటించును.

జయం—ఆఁ! యేమనియెదవు. నటించునంటివా.

సుబ—ఉన్నమాట యనినతప్పా! మీరడిగితివి గనుక చెప్పితిరి. త
ప్పైనయెడల క్షమించుడు.

జయం—చంద్రికళ పరమసాధ్వీమణియని నా నిశ్చయము.

సుబ—దైవమట్లు యనుగ్రహించుగాక! కుమ్మరావమున నిత్తడిముం
తలు పుట్టునా!

జయం—యేమి.

సుబ—పణ్యస్త్రీలకు పాతివ్రత్యమెక్కడిది. దేవవేశ్యలుకూడ సోమ
యాజులు కొరకు వెదుకులాడుచునే యుందురుగదా. వీరస్వ
ర్గమునకు దయచేసిన మ్లేచ్ఛప్రభువులు సంప్రాప్తమైన సోమ
యాజులుగారు వేదాధ్యయనము చేయవలసినదే?

జయం—ఇది వేశ్యయన్న సంగతి నేను మొన్నటివరకు కనిపెట్ట
లేదు.

సుబ—కాలమహిమ! ఓషధీగుణము!!

జయం—నీమాటలు నాహృదయమును దహించుచున్నవి.

సుబ—నేను ప్రభువిశ్వాసముగల వాఁడనేని సత్యమే పల్కుచున్నా
ను వలదన్న నిక నొకమాటయుంజెప్పను.

విమల— క౦॥ సమయంబయ్యెను చిలుకా
విమలంబగు జలములాడి వేఫలములపై
శ్రమయనక దృష్టిదిప్పుము
క్రమముగ క్షుద్బాధ దీరు క్షణమునజూడ౯

జయం—చెప్పవలదని చెప్పుటలేదు. సత్యమున కెన్నడు నడ్డులేదు.

సుబ—అట్లయినమూయెదుటగల రంధ్రమునుండియొక్కమారు చూ
డుడు.

జయం—(చూచుచు) అహా! ఆహా! ఎంతద్రోహము! ఆ యువకు
లను ముద్దిడుచున్నది. దురాత్మురాలా! పాపీనీ! ద్రోహిణీ!
ఇదె నిన్ను జంపియే స్నానమాడెద. (కైజారుదీయును)

సుబ—ప్రభువర్యా! తొందర క్షాత్రధర్మముకాదు. ఆగుడు. సర్వము
ను మీకన్నులతోన జూచెదరు.

జయం—కట్టా! ఎట్టిమాయఁబడితిని! సరియే స్నానముచేసెదను.

సుబ—నేటిదినమున భోజనానంతరమున తల నొచ్చుచున్నదని ప
రుండియుండుడు. రాత్రిభోజనముగూడ నొల్లక చావడియందే
పరుండెదనని చెప్పి మూల్గుచుండుడు. రాత్రి నాటకప్రదర్శన
మవలోకించెదరుగాక.

జయం—మంచిది. నాకు నిజముగా తలనొప్పియేవచ్చినది. మంచము
వేయుము. నాకీపూట భోజనమువలదు. పోయి చెప్పిరమ్ము
(మంచమువేయును పరుండును)

[ప్రవేశము—చంద్రికళ.]

చంద్రి—హృదయేశ్వరా! ఏల పరుండిరి—అయ్యయో! ముఖమిట్లు
కందుటకు కారణమేమి! నాకుదయమునుండి కుడికన్నదరు
చున్నది.

జయం—నాకు చెప్పరాని తలనొప్పి వచ్చినది. నన్నొంటరిగ నిట
నుండనిమ్ము. భోజనమక్కరలేదు.

చంద్రి—కాళ్లుపట్టుమునా?

జయం—వలదు.

చంద్రి—యేల?

జయం—నన్నింతట విడువుము.

చంద్రి—యేల యీమాటలు?

సుబ—చాలా సుస్తీగా నున్నారు. స్నానము చేయలేక వచ్చిపరుండిరి. కొలదికాలము విశ్రాంతివలన సుఖము కలుగును. అందరము పోవుదమురండు.

చంద్రి—కం॥ భోజనము వలదు నాకును
పూజితుడగు నాథుఁడిట్లు • మూల్గుచునుండన్
యేజవ్వని తినగల్గును
నాజిహ్వకు నెట్లు బోవు • నానారసముల్

జయం—ఏటిమాటలు పోయి యందరు భుజించిరండు! నా నెమ్మది భంగపరుపకుడు.

(అందరు నిష్క్రమింతురు)

పంచమరంగము.

[ప్రవేశము—విమల, సుబలుఁడును]

విమల—అన్నా! యేమిజరిగినది!

సుబ—అనుకున్నట్లే

విమల—అంతయును చూపితివా?

సుబ—ఒకటేమి. రాత్రి పదిగంటలకు జయంతుడు జ్వరనెపంబున బయట పరుండియుండగా స్వార్థచంద్రుడును చంద్రికళయు నేకశయ్యాగతులై సుఖించుట కన్నులార చూపితిని. రాత్రి వెన్నెలసహాయమున తోటలోని మూలలచూపి హతులైన విటులను పూడ్చుస్థలములను, దొంగదారులనుగూడ జూపినాఁడ—జయంతుడు మిక్కిలి కోపముతోనున్నాడు. ప్రమాదము వాటిల్లకుండ నీ యమలోకమునుండి బయట పడవేసితిమేని మనము ధన్యులము. (జయంతుడు బామముడితో కైజారు చేబూని ప్రవేశించును)

జయం—చంద్రికళా! రాక్షసీ! నీకృత్యములెల్ల నాకు గోచరములైనవి. నిన్నిప్పుడ యమసదనంబున కంపెద కాసికొమ్ము. ఇదే వచ్చుచున్నాను. చెప్పక దునుమాడుట రాచధర్మము కాదు.

సుబ—తొందర వలదు వలదు.

(చంద్రికళ పిస్తోలు బారుచేసి ధైర్యముపూని బయటకు వచ్చును.)

చంద్రి—పాపులారా! అంతయు గ్రహియించితిని. ఇదె మిమ్ము యమలోకమునకు పంపుచున్నాము. (పిస్తోలు సవరించి గురిపెట్టును)

విమల—హా! ప్రాణేశ్వరా! హా! ప్రాణేశ్వరా! రక్షింపుము రక్షింపుము (జయంతుని కౌగలించుకొనును)

జయం—ఆఁ నా ప్రాణేశ్వరివా? యేమి ధైర్యము.

సుబ—చంద్రికళా! తగదు! తగదు! (మీదికి పరుగెత్తును) పిస్తోలు దెబ్బలు రెండు తప్పించుకొని మీదికిపోయి ఆయుధహస్తము లాఁగికొని రెండు పళ్ళూడునట్లొక లెంపకాయ కొట్టి ముఖమున నుమిసి లోనికితోసి తలుపుబయట గొండెము వేసి ఆయావేశమున గాజుసామానులు కురిచీలు బ్రద్దలుగొట్టి ముగ్గురును బయటకేగుదురు.

ఇది ద్వితీయాంకము సంపూర్ణము.

చంద్రకళ

తృతీయాంకము.

ప్రథమ రంగము.

స్థలము—చంద్రికళ కచేరీ సావడి

[ప్రవేశము: విదూషకుడు.]

విదూ—నేను మొన్ననే లయిర్ క్లియర్ యిచ్చినాను. అదివారికి అర్థము కాలేదు. నిన్నటి పరిభవం—అబ్బా సహింపశక్యమా! ఇద్దరూ దొంగలులాగున వచ్చి 15 రోజులు కాలేదు. కోడిపిల్లను తన్నుకొనిపోయినట్లు పోయినారు. అయ్యోయింతేనా! నాకర్మంకాలా! పిస్తోలు మాఅమ్మగారిచేతిలో నుంచే లాగుకున్నారు. ముఖంమీద ఉమ్మివేసినారు- పళ్ళూడగొట్టినారు. సావిడిలోని గాజుసామానులన్ని బ్రద్దలుగొట్టినారు. కుర్చీలు విరుగదన్నినారు. ఎంత భీభత్సము గావించిరి. వింటేనే యేడ్పువస్తోంది. ఇంతకూ దినమున కారువేల రూప్యము లొసంగు శ్యమంతకమణి పోయినది. రాత్రినుండి చంద్రికళ కళాహీనమై పోయినది. స్వార్థచంద్రునకు మతిలేనేలేదు. అయితే మేము మాత్రం ఊరుకుంటామా! పంటికి పన్ను కంటికి కన్ను అన్నారు. ఇప్పుడటుల కాదు. పంటికి కన్ను కంటికి మెడ పుచ్చుకుంటాము. ఈరోజున మీటింగు. సయితానుగారు రాక్షసుల సహితం ప్రవేశించి సంగతులు విచారించి కసితీర్చు

కుంటాం. చావడిసర్ది కుర్చీలు వేసినాను. యీ మీటింగులో గౌరవార్థంమెంబర్లయి "డిటో" ప్రకారమేఅనునట్టివారు లేరు అందరూస్వతంత్రంగా పనిచేయువారే. "బలేతమాషా దేఖో" వుదయం 8 గంటలయినది. దొరలవలె సరిగా టయిముకు వస్తారు. అదె వచ్చుచున్నారు. (భయము నటించవలయును)

[ప్రవేశము: స్వార్థచంద్రుడు, మేనక, రామశాస్త్రి, శకుంతల చంద్రికళ నలుగురు యువకులును]

చంద్రి—కం॥ కటకట! యెట్టుల సైతును
పటుతర మగు పరిభవంబు • బ్రదుకిక నేలా
యెట్టులైన నసువులను వీ
డుటయే శరణంబటంచు • దోచెడి నాకుఁ

ఆహా! నాయన్నము దిని కుక్కలవలె నమ్మించి నాకొంప దీసిరి. ఆముండ 'నాథా'యని జయంతునికౌగిలించుకొనెను. నామనస్సు నీరై పిస్తోలుగురితప్పినది. నానౌకరే నాచేతియాయుధములాగి నాముఖమున నుమిసి నా దాడపైని మోది నన్ను లోనికిత్రోసి తలుపు బిగించి సర్వనాశనము చేసిపోయెను. యెందరిని చంపితిని—యెందరిని చంపించితిని. నేటికి నా పరాక్రమమును ప్రజ్ఞయు నట్టేట గలసెను. నేకని బ్రదుకజాల (యేడ్చును)

స్వార్థ—చంద్రా! నీమనస్సుకన్న నామనస్సు వందరెట్లెక్కువ దహింపఁబడుచున్నది. అప్పుడేగదా! పట్టణమునకు బోయియుంటిని ఎంతపనిచేసిరి. అది తలపోసిన లాభములేదు. వారిక్కడనుండి వారితోటలోనికి బోయిరట. ఆయంగన యతనిభార్యయట-పురుషుడామెయన్నయట-అందరునుకలసి తండ్రికాళ్ళబడిరట - ఆయన క్షమించెనట - భీమసేనునకు విజయ

సేనుని కుమార్తె నిచ్చి వివాహము చేతురట-పరమసంతోషావస్థలో నున్నారు. రాత్రియెల్ల నిదియే యాలోచించుచుంటిని. స్నేహితులతో మాట్లాడితిని. సర్వమును సిద్ధపఱచితిని.

చంద్రి—ఏమిచేసిననుసరే. ప్రాణములు విడువమన్నను విడచెదను. వారికిమాత్రము తగినప్రాయశ్చిత్తము కావలయును.

శకుం—అట్టిప్రాయశ్చిత్తము వీలులేదు. ఆముగ్గురినిచంపివేయవలెను.

స్వార్థ—అట్లయిన నెవరోయొకరు చావునకు సిద్ధపడుడు. కోపమున వచ్చిచంపిరని కేసుచేయించి యురిస్తంభ మెక్కించెద.

అందరు—అందరము సిద్ధముగానేయున్నాము.

చంద్రి—మీమాటకేమి, నేనేముందు సిద్ధపడియున్నాను.

స్వార్థ—నేనుగాని నీవుగాని పోయినచో తర్వాతకర్త కట్టదు.

శకుం—నేనుపోతేనో ?

స్వార్థ—సంబంధముగల దానవుకావు. నమ్మరు.

రాము—నే నున్నను లేకున్ననొకటే. నన్ను కానివ్వండి.

స్వార్థ—లాభములేదు. కూనీ చేసినవారమగుదుము. సాక్ష్యమును గోల్పోవుదుము.

చంద్రి—మరిమీయభిప్రాయమేమి?

స్వార్థ—నాపై నలుగకుము. చెప్పెదను.

చంద్రి—చెప్పనక్కరలేదు. నాకలుకయూలేదు. ఆపనికెప్పుడు వీలు చిక్కునా యని నేనును చూచుచుంటిని. నిర్భాగ్యురాలు నా చెల్లెలు, శోభనాచలము. దీనిబ్రదుకేల. నాయింటవండిపెట్ట తినుటతప్ప నికనెందుకుఁబనికిరాదు.

సీ. అనుదినంబునునేడ్చు • గణికాకులంబున
జన్మమందితి పాప • జాతిననుచు

వారాంగనల సుఖ • మేరీతి నెరుగదు
ధనముపై నాశను • దగులదెపుడు
హరిపూజ యనుమిష • మరచును దేహంబు
పరమాత్మ సన్నిధి • దొరకెననుచు
మతిలేదు మితిలేదు • నతిసేయు వెర్రిల
చింకిగుడ్డలగట్టి • చెలగుచుండు

గీ. తెచ్చిపెట్టిన కష్టమా • తినుచునుంట
తినియు నను గాంచినంతన • తిట్టుచుండు
నిట్టి దౌర్భాగ్యురాలుంట • నేమిఫలము
జముని సదనంబునకు బంప • జయముకాదె.

ఈమధ్య జర్మనీదేశంబుననావులిచ్చుపాలకిమ్మతునుసదితిను మేతకిమ్మతును లెక్కచూచి పాలఖరీదుకన్న తిండియెక్కువతిన్నయెడల నట్టిగోవులనుకోసి భుజించివేసిరి. పనిచేయని గుర్రములను పాశ్చాత్యులు తుపాకితోకాల్చి చంపుదురు. పిల్లిపిల్లలను సంచిలోకట్టి పారవైతురు. కుక్కలెక్కువయైనప్పుడు కర్రలతోమోదియు వానినిపట్టియు చంపుట లేదా. నిజముగామన కష్టదీర్చుటయందు నాచెల్లెలిశరీరము పనికివచ్చినయెడల నామెజన్మసఫలమేగదా. నా[illegible]మే తీరిపోవును.

స్వార్థ—ఏమిసాహసము. ఏమిబుద్ధి. ఏమి కార్యనిర్వాహకత్వము.

[బలవంతముగ తలుపు తెరచి లోన శోభనాచలము ప్రవేశించును]

చంద్రి—శకుంతలా! తలుపుగడియ యేల వేయలేదు?

శకుం—నాకు మతిలేక

శోభ—శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహం॥

చంద్రి—ఇక్కడకేమి మునిగినదని వచ్చినావు.

శోభ—పళ్లూడుటవల్ల నీ దౌడ వాపునకు శొంఠిగంధము తీసి తెచ్చి నాను. అమ్మా! యెంతచెప్పిన వినవుగదా. యెందు కీ మీటింగులు-వాళ సొమ్ము మనకు ప్రాప్తముంది-తిన్నాము-"మాటకు మాట తెగులు నీటికి నాచు తెగులు" అంటారు. వాళ్లు ఒకటి చేస్తే మనము రెండుచేస్తే, వాళ్లు మూడు చేస్తారు. "ఎప్పుడు పడ్డవాడు చెడ్డవాడుకాడు." యిక మనకు ధనం అక్కరలేదు. యీ వృత్తిమాని లక్షణముగా నీ సంగీతమంతా భక్తిక్రింద వినియోగపరచి తోటలోని పువ్వులు దేవతార్చనముచేయుచు నందరమును తులసిపూసలుధరించి ప్రతిదినమును దైవచింతనలతో నాట పాటల కాలముబుచ్చుచు పశ్చాత్తప్తులమ్మైతిమేని పాపములు నశించి పరిపక్వమనస్కులమై వైకుంఠమున శ్రీమన్నారాయణుని సన్నిధి జేరగలుగుదుము. నా మాటవిను. మన తల్లి తుదకొక యోగి స్నేహమువలననేగదా నన్ను గన్నది. మన కులమునం దొకానొకతె (నీ వంటివారు కారుసుమా) ఇట్టి నిర్భాగ్యస్థితియం దున్నది.

ఉ. పుచ్చిన వంగపండుగతి • పొల్పెసలారెడి దేహకాంతితో
నచ్చపు రోగపుం గ్రిములు • కన్నిటికిం దగు పట్టుగొమ్మయై
మచ్చిక చేరదీయ తన • మానసముం బెడదారి నుంచుచుం
హెచ్చిన ప్రేమజూపు [illegible]సు • వెవ్వరిదా? మన వారకాంతదే!

ఉ. కుళ్లగ తగ్గమేనునకు • కోమలి నామము జెల్ల నేర్చునే,
కాళ్లును సేతులు న[illegible]ఖము • కన్నులు నుబ్బుచు నీరుగారుచుం
మళ్లిన వాసనం దో[illegible]ము • మా[illegible]నవతీమణి సెంటుబుడ్ల బల్
తళ్లను ముంచి కాయము ను • తారముగా బచరింప న్యాయమే!

ఉ. ముట్టిన రోగమంటు దగ[illegible] • ముద్దిడజూచిన మూతిగాలు చే
పట్టిన కొంపగూల్చు [illegible]మ • బాధలవెట్టును జాలిమాలి తా

మెట్టిన యిల్లు భగ్నము ని • మేషములో నసె జేయఁజాలు హా!
పట్టను పగ్గముల్ గలవె • వార విలాసిని (కాంధి) భామకుం.

నారాయణ! యీ కులమున బుట్టిన పాపము హరిస్మరణచేగాని పోదు; నా మాట వినుము.

చ. హరిహరి! నిన్నునే ననిశ • మార్తి నిజెందుచు వేడుచుంటి నా
కరివరుఁబ్రోచినట్లు ననుఁ • గావఁగ నీ కిక జాలమేల నా
మొరవినరాద వేగ నను • పూర్ణ కృపార సదృష్టిజూచి నీ
సరసకుజేర్పరాద యని • శంబునునిన్ను భజింపుచుంటిగా!

చంద్ర—(పండ్లు పటపట కొరుకుచు) యింకా యీ ముండను బ్రదుకనిత్తునా?

స్వార్థ—ఆఁ ఇదియా కార్యసాధకము.

చంద్ర—అవును-చెల్లెలా-అదియే యోచించుచుంటిమి. మేమును పరలోకచింతయే చేయుచున్నాము. మా మనస్సులు మారినవి నిన్నే గురువుగా నుంచికొని సర్వమును జరుపగలము. నీవు వెళ్లి జపముచేసికొనుచుండుము. మేమును వచ్చెదము.

శోభ—(తనలో) యేమి యీ రోజున నింత తిన్నగా మాట్లాడినది బుద్ధి మారియుండునా! నా తల్లికి మారలేదా! (ప్రకాశముగా) అట్లయిన నందరు నొకసారి హరినామసంకీర్తనము చేయుడు. నేను పొమెదను రమారమణ గోవిందోహరి-గోవిందా అనండి గోవిందా!

అందరు—గోవిందా! గోవిందా! పదమ్మ తల్లి (నిష్క్రమించును)

(శకుంతల తలుపుమూసి గడియవేయును)

స్వార్థ—ఇక్కడికైనది-మన యాలోచన నెవ్వరును వినరాదు-అన్ని తలుపులు వేయుడు. (తె[illegible]పడును)

[విదూషకుఁడు—ప్రవేశము]

విదూ—ఓహో రహస్యాలోచనలు ప్రారంభమైనవి. ఇది మ్యునిసిపల్ మీటింగుకాని తాలూకాబోర్డు మీటింగుకాని కాదు. ఈ సమావేశమున యేమిజరుగును. ప్ర[illegible] వారికి సమానమగు బాధ్య

తయే కలిగియున్నది. నా బుద్ధిని బట్టిజూడగా ప్యాసుకాబోవు తీర్మానములు యేమనగా:-

1. కిక్కురుమనకుండా శోభనాచలం కంఠము నారాయణా అని తెగగోసి తలకాయ దూరముగా పారవేయడము.
2. చంద్రకళ మహారాణిగారు తక్షణం కారెక్కి యే దూరదేశమునకో పోవడము.
3. చంద్రికళకు శిరచ్ఛేదనముచేసి ఆ శిరస్సుపట్టుకొని పోయినారని జయంతునిమీద కేసుపెట్టి తక్షణం కారాగృహ ప్రవేశము గావించి యురిస్తంభమెక్కించడము.

ఆంఁ యుండవలెను. నాకు అలా తోచినది ఇందులో అసత్యముండకూడదు. ఆ స్వార్థచంద్రుడుగారు "స్లాక్" వేసిన తర్వాత తెరచాప తొక్కిన "జాలీబోటు" వలె సీటివాలునకు పడవ పరుగెత్తవలసినదే! నాసరదాతీరుతుంది సభాసదులారా! యీ సంగతులెవ్వరితోను చెప్పబోకండేం. కొంచెముకాఫీత్రాగి వచ్చెదను. చూడండి.

(తెర లేచును)

చంద్రకళ—మన మనుకొనినయట్లు యెవరిపాత్రలు వారు క్రమముగా వినిపించవలసినదే గాని భిన్నముజరుగరాదు. అట్లు జరిగినచో సంజాయిషీతో నిమిత్తము లేకుండా తుపాకి ముఖమున బెట్టి మెదడునకు సూర్యకిరణ ప్రసార మొసంగబడును.

(అందరు నిష్క్రమింతురు.)

తృతీయాం[illegible]ము—ద్వితీయ రంగము.

[ప్రవేశము—వి[illegible]యసేనుఁడు, నీతిమతి, జయంతుఁడు, చంద్ర[illegible]ళ, భీమసేనుఁడు, .]

జయం—తండ్రీ! మున్ను నే[illegible]నర్చిన దుర్నయముల మీరు మనఃపూర్వకముగా క్షమిం[illegible]ంపగల్గుదురనెడి నమ్మకము నాకు లేదు.

నా కడియంతయు కలవలె గాన్పించుచున్నది. నేనెట్లా దుష్టుల మధ్యకు పోతినో యెట్లచ్చట మూఁడు మాసములుంటినో నాకే గోచరమగుటలేదు. ఓషధీప్రయోగమువలన యిట్టి పని సాధ్యమయ్యెనని భీమసేనుఁడు కనిపెట్టెను. ఏది యెట్లున్నను, నా హృదయమెంత పవిత్రమైన దైనను మీ యెడల నగ్నిసాక్షిగా వివాహంబైన మీ కోడలియెడలను నే నొనర్చిన పాపకార్యములకు మీ వలన క్షమింపఁబడెదనో లేక నేను దైవశిక్షకు పాత్రుఁడ నయ్యెదనో నాకు తెలియదు. యేదైనను క్షమింతురని తలచెదను. మీ మనస్సులు పాలవలె విరిగిపోలేదా! విరిగిన పాలు తిరుగతోడుకొన గలవా! ఈ యూహాలచే నీ రెండుదినములనుండియు నాకు నిదుర కంటికి రాకున్నయది. అన్నము హితవు తప్పినది. ఏమనిదెల్పుదును! నా కర్మమెట్లున్నదో యేమి రాగలదో! (అని కంట తడిపెట్టును)

విజయసేనుఁడు—తండ్రీ! నీవు విచారింపఁ బనిలేదు. నా యెడ నీ వొనర్చిన పరిభవమును లేదు. నీ సొమ్ము నీవే పాడుచేసికొంటివి. అదియైన నొడలుదెలియక చేసినపనిగాని మరియొకటికాదు. వగచుటకు పనిలేదు. నీ వలన లోటు కలిగినను నీ పశ్చాత్తాపమువలననే నది పూర్తిగా క్షమించితిని. చింత విడువుము.

చంద్ర—నాథా! ఈ మాటలవల్ల నన్నవమానించుచున్నారు. మీరు నా కపకృతి చేయుటయన నేమి? ఆర్య సంతతి స్త్రీలందులో నాంధ్రస్త్రీలు పాతివ్రత్యమం దితరులకు దీసిపోవువారుకారు. పాతివ్రత్య శబ్దమందంతయు నిమిడియున్నది మీరు నా కేవిధమైన యపకృతి చేసియుండలేదు. నేనే సిగ్గువిడచి యిల్లువెడలి సేవకావృత్తి నవలంబించి పరాన్నభుక్తి నంగీకరించి యాచారోల్లంఘన మొనర్చితి. నన్ను [illegible]మించవలెను. నా తప్పులు [illegible]చవలెను. ఇదియునుగాక మీరు పడిన కష్టములన్నియు నా కన్నులార చూచియే యుంటిని. నాథా! మన్నింపుడు.

నీతిమతి—నాయనా! ఇక నీ విషయమై మాటలాడకుడు. అందరును సంతోషముగా నుండుడు. నే నొక శుభవర్తమానము మీ తండ్రిగారి యనుమతికొఱకు వెలిబుచ్చదలచితిని.

జయం—అమ్మా! అదియేమో త్వరితముగ జెప్పుము. నీ మాటలచే నామనస్సు తృప్తిజెంది పూర్వస్థితికి వచ్చినది.

నీతిమతి—నీ చెల్లెలు సుమతి పదియారు వత్సరముల ప్రాయమువచ్చి వివాహమున కీడై యున్నది. మన భీమసేనుఁడు నీ విషయమై పడిన శ్రమకు పారితోషికముగా నీవును, నీ తండ్రియు నొప్పుకొనినచో సుమతి నాతని కిచ్చుట కేర్పాటు చేయవలయునను కోరిక యుదయించినది.

విజయసేనుఁడు—నాకు పరమ సంతోషము!

జయంతుఁడు—నాకింతకన్న సంతోషకార్యములేదు. ఏమి! బావా! వద్దనియెదవా!

చంద్రి—వద్దనక మరియేమనగలడు. వద్దనియేయనును. మీరుకోటికి పడగలెత్తియున్నారు. నా యన్న చిన్ననాడే తలిదండ్రులు కరవైనందున పినతండ్రియగు నా తండ్రియొద్దనే మాతో బాటు పెరిగెను. మీయంత భాగ్యవంతుఁడు కాడు. ఈతడు మీ చెల్లెలి నెట్లుభరింపఁగలడు?

జయం—ప్రేయసీ! నీ వాక్చాతుర్యము శ్లాఘాపాత్రము. నాతండ్రి యీవరకే సుమతికి తనయాస్తియందు నాల్గవ పాలిచ్చెదనని వాగ్దానమొనరించెను. అదినాకు పరమసంతోష కార్యము. ఏమిబావా! కట్నముకూడ దొరకినది. చేసికొనెదవా! లేదా

భీమ—నేను కట్నముకొఱకు నాసించను- ధనమంతకన్న నాకక్కఱలేదు. మనసువిడిచి చెప్పుమంటిరేని మాయిర్వుర కిదివరకే యన్యోన్యానురాగముజనించి బలపడియున్నది. సుమతిని నే

ను పరమానందముతో భార్యగా నంగీకరించి సుఖపెట్టుటకు యత్నించెదను. మీద్రవ్యము నాకక్కఱలేదు. నాచెల్లెలును ద్రవ్యము కోరకట్లనలేదు.

విజ—అట్లయినచో నిప్పుడే నిశ్చయపరచి దగ్గర ముహూర్తమునకే వివాహ మాచరించెదను "శుభస్య శీఘ్ర"మ్మని పెద్దలందురు ఇది గాక జయంతుని మనస్సు శుభకార్యములు జరిగినగాని కుదుటపడదు.

అందరు—బాగున్నది ముఖ్యముగా నటు లాచరింపుఁడు.

విజ—ఎవరక్కడ! సేవకా!

సేవ—చిత్తము.

విజ—పురోహితుని దోడ్కొనిరమ్ము; నూతన వస్త్రములు పెండ్లికుమారున కిచ్చుటకు తగినవి తెప్పింపుము. తాంబూలములను దెమ్ము.

సేవ—చిత్తము.

విజ—

మ. ఘటనాచిత్రము లేరికిం దెలియ శక్యంబౌనె లోకంబునన్
బటుగర్వంబున దేశముల్దిరిగినన్ భాగ్యంబులం జల్లినన్
జటులంబైన పరాక్రమంబును వచోచాతుర్యముల్ గల్గి యీ
నిటలాక్షు ప్రతిమానుఁడల్లుఁడెటులన్ నిశ్చింతగా సంధిలున్.

ప్రేయసీ! సుమతి మిక్కిలి యదృష్టవంతురాలు గనుకనే తగిన సంబంధము కుదిరినది.

నీతిమతి—మీ యనుగ్రహమునకు లోటు లేనప్పుడు దాని యదృష్టమునకు కొఱత యేమున్నది.

[పురోహితుఁడు, బ్రాహ్మణులు—ప్రవేశింతురు]

(తాంబూలము లిప్పించి పండితులాశీర్వదింతురు. రామశాస్త్రి రామారావను పేరుతో వ్యాపారివేషమున "మర్ఘ్వ" తాంబూలమునకు సిద్ధపడును)

రామారావు—అయ్యా! ప్రథమ తాంబూలము నాది. స్మార్తులకన్న ముందు మాకు తాంబూలం రావలెను.

పురో—ఉండవయ్యా! అన్నిటికీ నీవే సిద్ధపడెదవు.

రామా—సరిసరి! రివాజు కూడా మారుస్తారా!

జయం—(రామారావును తేరిపార చూచి) యేమయ్యా! నీ పేరు రామశాస్త్రి కాదా! రామారావు అంటావు మీసము లెక్కడివి;

రామా—సరిసర పాకంముదిరినది. వ్యాపారులకు మీసాలుండవా?

జయం—బావా! భీమసేనా! నీవే తగినవాడవు. ఈ ముఖము మనము చూచిన చేసుమా! (భీమసేనుఁడు తటాలున లేచి మీసములు పట్టి లాగుచు కల్ల మీసములూడి చేతికి వచ్చుచు పురోహితునుద్దేశించి) అగ్ర తాంబూలమిచ్చి పంపించండి. యీ మీసములు మీగుపెట్టుకోండి ఇంతటినుంచి మీకే "మధ్వ" తాంబూలం వస్తుంది

(బ్రాహ్మణులందరు రామశాస్త్రిని చిన్నబుచ్చి తరిమివేయుదురు)

రామశాస్త్రి—యీ పగతీర్చుకొనకపోయిన నేను బ్రాహ్మణుఁడను కాను. (నిష్క్రమించును)

తృతీయాంకము—తృతీయరంగము.

[స్థలము:—ఉద్యానవనము. ప్రవేశము—చంద్రికళ, మేనక]

మేన—అమ్మా! చంద్రికళా! ఈపని మాత్రము మనకు వలదు.

గీ. కఠిన హృదయులు పూరుషుల్ • కార్యపరులు
పరుల సుఖదుఃఖములను తా • మెఱుగలేక

మనుటయెల్లను తమ సౌఖ్య • మునకెయనుచు
దానికై పరులను జంప • దలతురిలను.

స్వార్థచంద్రుడు-చెప్పిన మాటలు నాకెంత మాత్రమును రుచింప లేదు. మీచెల్లెలు పరమభక్తురాలు. యోగిని. యేవిధమగు ప్రపంచ సౌఖ్యములను రుచియైనను జూడక సర్వదా దైవారాధన యందే కాలము గడుపుచు శరీర యాత్ర నడుపుచున్నది. అట్టి పరమ పావనిని బలాత్కారముగ జంపునంతటి పాపకృత్యము మరి యొకటి గలదా! అట్టి పాపమొనర్చితి మేని యది కట్టి కుడుపదా!

చంద్రి—

ఉ. అన్నలు దమ్ములొండొరుల • హత్యలు జేయుట చూచుచుండ మే
మన్నన యేది! భూస్థలిని • మానినులైనను వేరు సూత్రమే!
చెన్నగ భాగ్య సంపదలు • చేకుఱునన్నను ప్రాణిజంప నే
మున్నది? యొక్కవేటునను • పూర్తిగ వీడదె ప్రాణి కాయముల్.

మేనకా! చిన్నదానవు. నీకేమియు దెలియదు. భగవద్గీత యందు శ్రీకృష్ణుడర్జునునకు జెప్పినదేమి? చంపుమనియే కాదా! ఉప పాండవుల నేమి చేసిరి? అనేక నిదర్శనములు చూపగలను. ఈవిషయములంత యోచనీయములు గావు.

[స్వార్థచంద్రుఁడు—ప్రవేశించును.]

చంద్రి—చూడుడు మన మేనక నాకు నీతిబోధించుచున్నది.

స్వార్థ—ఏదే! మేనకా! నాకును కొంచెము చెప్పవా? నోరుమూయుము. ముక్కుపచ్చలారనిదానవు నీకేమి తెలుసును. చెప్పినట్లువిని కిక్కురుమనక పని చేసెదవా? లేకయిప్పుడే నిన్ని పిస్తోలున కాహుతిచేసి తోటలో పూడ్చిపెట్టనా

మేనక—(గజగజవడుకుచు) మీయిష్టము వచ్చినట్లు చేసెదను. నన్ను మాత్రమే మనకుము. నాకు దోచిన సందేహమడిగితినిగాని నీతి బోధించుటకు నే నెంతదానను.

స్వార్థ—చంద్రా! సాయింతన మగుచున్నది. సూర్యుడు మన మొనర్చు కార్యమున కంగీకరించి కాబోలు రక్త సమమగు తన కిరణ సమూహముల వెదజల్లుచున్నాడు. నీమనస్సున నేమియు సంశయములేదని నమ్మెదను.

చంద్రి—నాకేమి సంశయము "సంశయాత్మా వినశ్యతి" యనిభగవంతుఁడే చెప్పినాడు. పట్టిన కార్యమిప్పటివరకును విడచి యెఱుగను. ఇదిగాక పరమపదమును గోరుచున్నదై యందులకు మరణ మిమ్మని యను దినమును భగవంతుని ప్రార్థించుచున్న మనిషి కోరిక సఫల పరుచుట పాపమా? లేక మన కక్షదీర్చికొని మన కపకృతి యొనర్చిన దుర్మార్గుల శిక్షింపనుంకించుట దోషమా! ఇక నీవిషయమగు యోచనతో నిమిత్తము లేదు. కార్యమునకు గడంగుడు.

స్వార్థ—చంద్రీ! మోటారును సిద్ధపరచితిని! సాక్ష్యమును సిద్ధముగానే యుండును. అనుమానముతో పనిలేదు. పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు—తెరపడును)

[ప్రవేశము—విదూషకుఁడు]

విదూ—ఈమధ్య చంద్రికళ మంచి వేదాంతము నేర్చికొన్నది. గీతావాక్యములే యిప్పు డీహత్య చేయుట కాధారము. శ్రీకృష్ణ భగవాను లర్జునునితో యుద్ధమొనర్చి విరోధుల జంపుమనియు నట్లొనర్చిన పాతక మంటదనియు చెప్పినవేదాంతమంతయు చంద్రికళకు పూర్తిగా నచ్చినది. "స్వధర్మ'

అనగా అక్కడ క్షాత్రధర్మము. ఇక్కడ వేశ్యాధర్మము ఈరెండును సమానమా! ఓహో! సందేహము లేకయే సమానము. మామూలు బాణము చేయుపని దేనిని కొట్టిన నది రెండు ముక్కలగును. ఇది క్షాత్రధర్మము. వేశ్యాసేవకుడగు మన్మథుని బాణముతో కొట్టిన నిద్దరొకటగుదురు. ఇదియే వేశ్యాధర్మము. అయితే తండ్రితో జగడమాడి సొమ్ము లాగి మోటారు కారుకొని యదియెక్కి సానియింటికి పోవుట. ఇది వేశ్యాధర్మము. తండ్రియాస్తి నంతను క్రయమొనర్చి వేశ్యకు మేడ కట్టించుట-ఇది వేశ్యాధర్మమే. స్వార్జితమెల్లను ఖర్చుపరచి కారు కొని మేడ కట్టించి షోకుగా యింట భార్య యేడ్చుచుండగా పోవుట! వేశ్యాధర్మము! ఉద్యోగముచేయుట క్షాత్ర ధర్మము! సానినుంచుట వేశ్యాధర్మము! ఆయుద్యోగము సాని చెప్పినట్లు చేయుట, దాని శిఫారస్సుపైననే వ్యవహారము జరుపుట? ఉత్తమోత్తమమైన వేశ్యాశాస్త్ర ధర్మము. ఈలా యింకా చాల చెప్పవచ్చును. కలియుగములో ధర్మసూక్ష్మము లబోధకములైయున్నవి. కాగా-క్షాత్రవృత్తియందు స్వభలాము కొఱకుపరులననగా విరోధులజంపుట న్యాయము. వేశ్యావృత్తియందు. స్వలాభముకొఱకు పరులను కాదు - స్నేహితుల జంపుట పరమధర్మము. ఎన్నడు సుఖరోగము లెరుగని యువకునకు రోగములంటించి యతని భార్యను బిడ్డలను తరతరములు బాధించు నట్లొనర్చుట-నాతని జంపుట-వేశ్యాధర్మము! స్వధర్మమందు నిధనమైనను శ్రేయమే. అందువలననే క్షత్రియులు విరోధులు సొమ్ము గలవారైనప్పుడు వారిని చంపి సొమ్ము పుచ్చుకొనవచ్చును. వేశ్యలట్లు చంపరాదు. స్నేహితులు ధనముగలవారైనప్పు డదిలా

గి పిమ్మట ధనహీనత వచ్చినతోడనే తమ గుట్టు బైటపెట్టకుండ వారిని చంపవచ్చును. ఇంత వేదాంతమేల- చెల్లెలినైననూ చంపి తమకార్యము సాధించుట వేశ్యాధర్మము-నాకు నచ్చినది- ఇది సంగీతాంతమునకే వచ్చినది- తెఱలాగి వేసెదను. కన్నుల పండువగా చూచి లోకనాటకమును గ్రహింపుఁడు

(తెరలేచును.)

(మంచముపై పరుండియుండగా చంద్రికళ శోభనాచలము శిరస్సు నొక్కిపెట్టును. రామశాస్త్రి గుండెలపై నదుమును- మేనక కాళ్ళు పట్టుకొనుటకు యత్నించుచుండును స్వార్థచంద్రుడు కత్తితో కంఠము గోయుటకు యత్నించుచుండును).

శో—(కన్నులుదెరచి) ఏమిచేయుచున్నారు! నన్నట్లు పట్టుకొని యదరేల!

స్వార్థ—నోరుమూయుము. వైకుంఠమునకు పోవుచున్నావు. నిన్ను నరికెదను.

శో—రామా రామా! నేనేమిచేసితిని. అక్కా! నీకైన దయవద్దా!

చంద్రి—మాట్లాడకు! నీయుపయోగము కొరకే!

శో—ఇందుకనియా యీదినమున నీ వేషము నాకు వేసినావు. ఉరిస్తంభ మెక్కుదువుగానిలే. ఇది యింగ్లీషు ప్రభుత్వము. ఓ చక్రివర్తీ నన్ను చంపు చున్నారు. చంపుచున్నారు. అందరు రండి! రండి! (పెద్ద కేకలు వేయును.)

చంద్రి—ఏల జాగు. స్వార్థా కానీ! కానీ!

మేనక—బాబూ! వద్దు వద్దు ఆగుము.

(స్వార్థుడు కత్తితో కంఠము దెగకోయును. పెద్ద యేడ్పు, అల్లరి చేసి కొట్టుకొని కొట్టుకొని చచ్చును.)

చంద్రి—మేనకా! ఆతల, గుడ్డను చుట్టిపట్టుకొని వెళ్ళి గుమ్మములో నున్న శకుంతల కిమ్ము.

శకుం—(కూలఁబడి) నావల్లకాదు. నన్ను కూడ చంపుఁడు.

స్వార్థ—(ఒక తన్నుతన్ని) ఇప్పుడే చంపెదను. నేఁ జెప్పినట్లు విను.

శకుం—చిత్తము.(మేనక ఆతల దీసికొని పోయి శకుంతల కిచ్చును. చంద్రికళ తత్క్షణము కాషాయవస్త్రములు గట్టి చెల్లెలి రూపముతో బయటకు వచ్చి శకుంతలతో కారు నెక్కి బయలుదేరి పోవును.)

స్వార్థ—పోలీసువారా! పోలీసువారా! ఇరుగువారా పొరుగువారా! రండు రండు! కూనీ జరిగినది- కూనీజరిగినది చంద్రికళను చంపి కారెక్కి పరుగెత్తి పోవుచున్నారు. రండు రండు.

(రామశాస్త్రి అంతకన్న పెద్దకేకలు వేయును.)

[ప్రవేశము—ఇరుగు పొరుగువారు పురజనులు పోలీసులు].

పోలీసు—ఈహత్య జరిగి యెంత సేపైనది.

స్వార్థ—ఇప్పుడే బాబూ! సబ్ యినస్పెక్టరుగారెక్కడ?

పోలీసు—ఇక్కడనే యున్నారు. బీటు తనిఖీకి వచ్చినారు.

(విసిలు కొట్టును)

[ప్రవేశము—మహమ్మదు సాహేబు, సబ్ యినస్పెక్టరు]

మహ—ఏమి యీ అల్లరి- ఆ కారు యెక్కి వెళ్ళిన వారెవరు!

స్వార్థ—నాయనా! యేమని చెప్పను. ఈ చనిపోయిన చంద్రికళ యను వారకాంతను నేను చిరకాలమునుండి చేరదీసినాను. ఈ మధ్య మూడుమాసములనుండి జయంతుఁడను యువకుడు తాను గూడ నాయిష్టముపై జేరదీసి కొంత ద్రవ్య మిచ్చెను. ఉభయులకును నాలుగు రోజుల క్రిందట చెడినది. తుద కా

మెను కొట్టి యింటఁగల సామానులు బ్రిద్దలుగొట్టి, యాతఁడు నతని భార్య చంద్రమతియు నతని బావ భీమసేనుఁడును, ఇల్లు విడచిపోయిరి. ఆకతు తీరక యీదినమున మేమేదో సంగీతముతో కాలక్షేపము సేయుచుండగా నొక కారు వాకిటిలో నాగినది. ఎవరో గౌరవనీయులనిచూచితిమి. పైముప్పురును గాక మరి నలుగురు బలముగలవారును వచ్చి పిస్తోళ్ళతో మమ్మును నిలువఁ బెట్టి చంద్రికళను పట్టి బలాత్కారముగా పీకఁ గోసి తలపట్టుకొని పోయినారు. ఆమె మెడయందలి కాసులపేరు తనదనిన్ని అది తల కోసి యివ్వవలసినదనిన్ని భార్య కోరినందున నాతడట్లొనర్చె. ఆ తల తనయొడిలో పెట్టుకొని చంద్రమతియు తక్కినవారును కారు నెక్కి యతివేగముగా వెళ్ళిపోయిరి. ఆకారు వెళ్లుట మీరు చూచియేయుందురు. ఇంత యసమర్థులమై మా కండ్లముందరిట్టి హత్య జరుగుచుండగా చూచుచు నిలువఁబడవలసి వచ్చినది. హా! విధీ! మీరిప్పుడేమిచేసిననేమి? జరుగదగినది జరిగినది. ముద్దాయీలు కోటీశ్వరులు—ఈ కేసునిలుచుట కష్టము. ఎవరి పరీకులేక యింతపని జరుగునా! హా! హా! హా! చంద్రికళా! చంద్రికళా! నాకు కలదెల్ల నీకిచ్చి నీవే భార్యవని నమ్మియున్నందుకు తుదకు నాకొంపయ్యే గూలిపోయెను. నాయనా! సబ్ యినస్పెక్టరుగారూ! ఈమెకు వారసుచెల్లెలు మాత్రము కలదు. ఆమె యోగినులలో కలసి యెక్కడనో దేశాటనము చేయుచున్నది—ఈ యాస్తి యంతయు నామెకు చేరవలెను. మీరే తాళములు వేసికొని పొండు. ఈ కేసు పూర్తియగువరకు మాత్రముండి నే నెచ్చటికో పోయెదను. లేక ప్రాణత్యాగ మొనర్చెదను.

సబ్—తక్కినవారెవరు!

రామ—నేను రామశాస్త్రిని-కవిని-పండితుడను- స్వార్థచంద్రుడుగారితో మాట్లాడవలెననియు చంద్రికళ పండితురాలుగనుక నేమైననూ యిచ్చుననియు, నాభార్యనుగూడ తీసికొని నేడే వచ్చితిని. మాకళ్ళయెదుట నింతపని జరిగినది! హా! విధి నేమనవచ్చును.

సబ్—నీభార్య పేరు?

రామ—శకుంతల.

సబ్—ఏమిశకుంతలా ఏమి జరిగినది! నీవు చూచితివా!

శకుం—స్వార్థచంద్రుడుగారు చెప్పినట్లే జరిగినది- నేను వీధిగుమ్మము నొద్దకు పరుగెత్తి కారు నాపమన్నాను. నన్నావలకు త్రోసి పరుగెత్తినారు-నన్ను తన్నినారు-ఇదిగో చేతికి రక్తముకూడా అయినది.

సబ్—ఆమనిషి యెవరు!

మేనక—బాబు నేను నౌకరును-మేనకను.

సబ్—ఏమి చూచినావు.

మేనక—జనం వచ్చినారు-కళ్లుతిరిగి పడిపోయినాను- మాఅమ్మలేదు- రక్తం—రక్తం—రక్తం—నాయనా! పాపపుకళ్లు—అంతా యీలా అయినది రక్షించు—రక్షించు.

స్వార్థ—ఈమనిషికి మతిపోయినది!

సబ్—ఇంకా యెవరు?

గ్రామ—మేము గ్రామస్థులము—"చస్తిని చస్తి"నను కేకలు విని మేమిరుగుఁ పొరుగిండ్లనుండి వచ్చినారము— కారు పరుగెత్తినది—చంద్రికళ శవము పడియున్నది- వీరందరూఉన్నారు-

సబ్—(తలుపుతాళంవేసి కాపలావేసి) యేమియు కదుపకూడదు- ఉదయమగుచున్నది—యిప్పుడే వచ్చెదను.

(నిష్క్రమించును)

తృతీయాంకము—చతుర్థరంగము.

స్థలము - పోలీసు స్టేషన్.

మహ—అల్లా బిస్మిల్లా! పోలీసు నౌకరీ బలే కష్టంగదా! తప్పులేనిదే తంటాలు - వచ్చేలాగున్నాయి - నా డయిరీప్రకారం

1. ఖూనీజరిగిన కొన్ని నిమిషములకే పోలీసువారా స్థలమునకు వెళ్లినారు.
2. అప్పుడే యొక మోటారుకారు చంపబడ్డ మనిషి యింటివద్ద నుంచి పరుగెత్తి పోయినది.
3. భోగంస్త్రీని చంపుటకు తగినంత వివాద సరిగా రుజువయినది.
4. ఆ చనిపోయిన మనిషియొక్క కాసులపేరు రక్తపుడాగులతో 2వ ముద్దాయి చంద్రమతి యింటిలో దొరికినది.
5. అందులోనే ఆమె చీర యొకటి రక్తపుడాగులతో దొరికినది ఈ చీరయే కట్టుకొని ఖూని చేయుటకు వచ్చినదనిన్ని కాసులపేరున్ను నరికిన శిరస్సున్ను కడుపున నానుకుని యామె కత్తివలన దీసికొని పోయినదనిన్ని సాక్ష్యమున్నది.
6. శవము కనుపుపైన జయంతుడు తన్నినట్లు లంగవాళ్లు కనిపించినవి. అతని బూట్సుజోడు యీ మార్కులకు సరిపోయినది.
7. భీమసేనుడు యింకా యిద్దరు బలిష్ఠులైన నౌఖర్లు చంద్రికళను పట్టుకొని యుండగా జయంతుడు శిరచ్ఛేద మొనర్చెననియు నప్పుడు చంద్రమతి సహాయముచేయుచు ప్రక్కనే యుండెననియు సరియైన సాక్ష్యమున్నయది.
8. తల:లేకున్నను యీ మొండెము చంద్రికళదేనని యిరుగు పొరుగువారుకూడ సాక్ష్యము చెప్పుచున్నారు.
9. ఇరుగుపొరుగువారుకూడ నీ గల్లత్తువిని పరుగెత్తి వచ్చినారు అప్పటికే, శిరస్సు నరుకబడి కొని పోబడినది.

ఈ సాక్ష్యముమీద నరెస్టు చేయుట కేమియభ్యంతరము లేదు. ఉదయమునుండియు నీ సోదాతో కాలము గడిపితిని సర్కిల్ యిన్స్పెక్టరు మధ్యాహ్నమునకుగాని రాడు. ఆయనొక చాదస్తుడు. తలకూడ దొరికినయెడల కేసు పూర్తిగా నుండి యుండును. పంచాయితీలు ఖూనీఅని చెప్పుకున్నారు. శరీరము చంద్రికళదని యొప్పుకున్నారు ఆహా! ముద్దాయీలు మాత్ర మించుకయు జంకుటలేదు. వారిహృదయము లించుకైనను భయముపొందుట లేదు. ఏమికారణము?

ఉ. చక్కని సాక్ష్యమున్న యది • సర్వవిధంబుల శిక్ష నిక్కమా
యెక్కువ నేరమున్ సలిపి • యెగతినుండిరొ చిత్తశాంతితో
నక్కట పెండ్లికార్యమున • నందరినిన్ చెరసాలకంపగా
మిక్కుటమైన నిందల ని • మిత్తములేకన బొందగావలెన్

కం॥ నేరము జేసినవారల
వారంబగు భీతితోడ • వర్తిల్లుదురే
దారుణము జేయనట్టుల
వీరలు మెలగెదర దేల • వేడుక పెండ్లిన్.

కటకటా! ఉద్యోగ మెంతకష్టము - వెనుకకుబోయిన గొయ్యిముందుకుబోయిన నూయి యనునట్లున్నది - ఆ పైని స్వార్థచంద్రుడీ యుద్యయమున నాతో చెవులో "మిమ్ములను మరువను. కాసి ముద్దాయీలు భాగ్యవంతులు - వారివలన మీకులాభమును తిన్నట్టు వాడుక" అనెను - అరెస్టుచేయుటకా మనస్సొప్పకున్నది. కారణమేమో! సాక్ష్యమా! బలముగా నున్నది: అరెస్టుచేయకున్న నిందయేమివచ్చునో? భగవంతునిదయ! నా డ్యూటీ నేను చేసెదను (నిష్క్రమించును)

[ప్రవేశము—విదూషకుఁడు.]

ఇప్పుడు న్యాయము భయముమీఁద నడచుచున్నది. సాహేబుగారు దైవభక్తుఁడు వేళకు నమాజ్‌చేస్తాడు - లంచం పుచ్చుకోఁడు- అరెస్టుచేయకపోతే యెవరేమంటారో! మన స్వార్థచంద్రుని వంటివారు యేమిచేసినా చేస్తారులెండి - ఏముంది! నాలుగు అర్జీలు పెడితే యెల్లవరం ట్రాన్సుఫరు - అర్జీలు రాగానే యే పనిచేసినా రిమార్కే! గ్రామంలో పోకిరీలమాట వినకపోతే యొకతప్పు - న్యాయముకొఱకు ప్రయత్నించడం కూడా తప్పే - గనుక సాక్ష్యం యేలావుంటే ఆలా చెయ్యవలెనని చూస్తూవున్నాడు. భోగంవారి పార్టీయొకటి- వారిని యుంచుకొని వారి మాటప్రకారం పరిపాలన చేయించుటకు కంకణం కట్టుకున్న మహానుభావులీ పట్టణములో నున్నారు-జయంతుఁడు గాని, యతని తండ్రిగాని యే జోక్యమునకు వెళ్లువారుకారు. వారిని చంపివేసినను సరే - మనపై ననుమానములేకుండా వ్యవహారము జరిపివేస్తే యుద్యోగం దక్కును. గనుక సాహేబుగారు ఫోర్సుతో దయచేసినారు - ఇప్పుడే వారందరినీ యరెస్టుచేసి తెస్తారు - పాపం వివాహసమయంలో యెంతగతిపట్టినది? అన్యాయంగాదా! ఈయుద్ధం వ్యభిచారవృత్తికిని సంసారవృత్తికిని జరుగుచున్నది ఏమి జరుగునో చూడవలెను! కళావంతకులములో కట్టు యెక్కువ - దానిలో పెద్దలు.

సీ. సానివృత్తికినెల్ల • సరసాగ్రగణ్యయౌ
సొట్టమొల్లియె మన • శోభనాంగి
ఒడలెల్ల కుళ్లిన • నొసర బోకులు జేయు
పాతలంజయె మన • పద్మగంధి

చెడువాసనలగప్పు • సెంటు నూనెలరాసి
గంభీరమైనదే • కంబుకంఠి
విటులకొంపలగూల్చు • విటరాయుధరిజేరి
సర్వనాశనిమన • చంద్రికళయె

గీ. ఇట్టి విటకత్తెలే మత • మేలుచుండ
సంఘ సంస్కారమే రీతి • సాగునిచట
న్యాయమెట్టుల గల్గున • న్యాయముండ
పరువుగలవారి కెట్టులు • బాగుగల్గు.

సీ. బియ్యేలు ప్యాసైన • బిడ్డలుగలిగినా
కులవృత్తి విడువరీ • కులటలిపుడు
తగు వృత్తులందున్న • తమ్ములుగలిగినా
విడలేరు తరుచుగ • విటులనెపుడు
లక్షజేసెదునాస్తి • లక్షణంబుగనున్న
విడచుటకొల్లగు • పడుపువృత్తి
విద్యనేర్చినకొలది • వెర్రియూహాలెగాని
నిశ్చయంబెరుగరీ • నెలతలేల?

గీ. పదుగురను బొందనేర్చిన • పద్మముఖికి
సర్వ స్వాతంత్ర్యమబ్బిన • సమతలేదు.
సంఘ సంస్కారమేడ ని • స్సంగమేడ
పురుషులకు లొంగియుండిన • పరువుగలదె?

వారకాంతాకులమెన్నటికిని వృద్ధిలోనికి వచ్చుమార్గము కనిపించదు. అనేక సభలు, ప్రయత్నములు జరిగి యాగిపోయినవి. ఈ చిత్రము చూచిన [illegible] మాటసాక్ష్యమునైన మానిచేయవలెనని చూచుచున్నాను. అన్యాయముగా నిరపరాధుల నరిస్తంభ

మెక్కించ యత్నించుచున్నవారు ఇదే నిజమగు భోగకుల
వృత్తి.

గీ. దైవమా! యాంధ్రమున నిట్టి • తత్పుకులము
నేలచేసితి జేసియు • నేల దాని
మూలముట్టగ తొలగింప • జాలవయ్యె
మే మొనర్చిన పాపమా • మీదుకరుణ

అందరిని తెచ్చి స్టేషనులో నుంతురు చూచెదగాక (తెరలేచును

(జయంతుడు, చంద్రమతి, భీమసేనుడు, యిద్దరు సేవకులు, వీరిని సంకెళులతో తెచ్చి నిలువబెట్టుదురు. పురజనులు చూడవత్తురు)

జయం—హా విధీ! ఇంకను నాపై దయరాదా! పడిన కష్టములు చాలవా! నే నేమిచేసితిని? ఏ నేరమొనర్చితిని? ఎవ్వరిచంపితిని - ఎప్పుడు? కటకటా! న్యాయస్థానములే యిట్టి యన్యాయము వెదజల్లుచుండగానే మనవలసియున్నది!

కం. గుక్కెడు ప్రాణముకొరకా?
యక్కట మరియాదబోయె • నవనీ జనులున్
బెక్కువిధంబుల దూరగ
నెక్కటణిని బ్రిదుకనేర్తు • నిక నీ భూమిన్

కానైనది కాకమానదు. మేమా! చంద్రికళను సరికి తలతీసికొని పోతిమా ఆహా! యేమి దినములు.

చంద్ర—నాథా! విచారింపవలదు. ఈ జన్మమున మనకిక సుఖము లేదు. పరలోకము దిశమనస్సుద్రిప్పి దైవమును ప్రార్థించుటచే సుఖము కలుగును. నా పెట్టెయందే రక్తముతో నున్న కాసులపేరును చీరయును జూపిరే? ఇది యింద్రజాలమా! మాయా! లేక మనము కలగనుచుంటిమా! హా విధీ!

భీమ—నే నేమియునెరుగను - ఇది యెల్ల రాక్షసమాయ. కాగలది కాకమానదు. దైవచింతన తప్ప నా కేమియు నక్కరలేదు. యీ పాడుశరీరమునకై యింత యాశయేల?

నౌకర్లు—ఏమండీ? ఈ అబద్ధాలు! వూఁ అంటే మక్కలిరగదన్నేస్తాము. సెలవివ్వండి.

నయం—సమయముకాదు.

[మంత్రి—ప్రవేశించును]

మంత్రి—జయంతా! మన పక్షమున బార్-యెట్-లా గార్డన్ గారు ....మీరే మాటలు పోలీసువారితో చెప్పనవసరము లేదు.

రామశాస్త్రి—(చూపరులలో నౌకరు) ఆహా! మీసాలూడిపోయాయి. ఇంక బుర్రలెగుతుతాయి.

ఇది తృతీయాంకము.

చంద్రకళ

చతుర్థాంకము.

ప్రథమరంగము.

ప్రదేశము:—పోలీసుస్టేషను.

(ప్రవేశము యినస్పెక్టరు వీరారెడ్డి, జవానులు, కొట్టులో ఖైదీలు)

వీరా—ఇప్పుడే రాత్రియెల్లను పని చేసిచేసి వచ్చితిని. ఇంటికైనను పోలేదు. రాగానే పిల్లల పిడుగువలె పెద్ద కూనీకేసు సిద్ధము గానున్నది. ఈరోజులలో న్యాయముకనుగొనుట బహుకష్టముగానున్నది. (రికార్డు చదువుచున్నాడు) ఆహా! ఏమి చక్కని కేసు. పరిశోధన ప్పుడే పూర్తియై చార్జిషీటు సిద్ధముగానున్నదే. జవాన్.

జవాన్—చిత్తము.

వీరా—ముద్దాయీల నరెస్టుచేసి కొట్టులోనే వేసినారా

జవాన్—ఇప్పుడే తీసికొనివచ్చినామండి.

వీరా—శవము యెక్కడనున్నది?

జవాన్—చంపినచోటనేయున్నది. పంచాయితీ అయినది, పోస్టుమార్టమ్‌కు తీసికొని వెళ్ళవలెను. డ్యూటీవేసినారు.

వీరా—నేను వ్యయముగాపోయి యంతయు జూచివచ్చెదను. శవమును ముద్దాయీ తన్నినట్టున్ను, అతని జోడుయొక్క మార్కు శవముపై నున్నట్టున్ను, ఆతడు తొడుగుకున్నజోడు దానికి సరిపోయినట్టున్నదనిన్ని వ్రాసినారు. ఆజోడు యెక్కడనున్నది

జవాన్—ఇదిగోనండి

వీరా—రక్తమున్న కాసులపేరున్ను 2 వ ముద్దాయీ స్వాధీనములో దొరికిన రక్తపుచీరయున్ను తక్షణం "కెమికల్ యెగ్జామినరు" యొద్దకు పంపేయేర్పాటు చేయుమని సబ్ యినస్పెక్టరుతో చెప్పుము—యిదిగో చీటి—

జవాన్—చిత్తము. (అందరు నిష్క్రమింతురు)

ద్వితీయరంగము—చంద్రికళ యిల్లు.

(శవముప్రక్కను వీరారెడ్డి కూర్చునియుండును.)

వీరా—అనేకవందల కూనీకేసులు పరిశోధించితిని. ఇంతఘోరము చూచియెఱుఁగను. తల, మంగలికత్తికన్న పదునైన యాయుధముతో సరిగా తెగగోసిరి. ఓశవమా మాట్లాడ శక్తిగలదేని నీతప్పి యెంత చెప్పియుందువోగదా! అయిన నీశరీరము చేతనే మాట్లాడించెదగాక. ఆహా! ఏమి యందమైనశరీరము. దుర్మార్గుల కత్తులకు బలియయ్యెను. ఏమి నేరము జేసితివి. ధనికుని కుమారుని నీవలలలోవేసి ద్రవ్యమపహరించితివా? అందుకు బంధువులు మారువేషములతోవచ్చి నీపఖ్యాడగొట్టి నీయింట సామానులు బ్రద్దలుకొట్టి తర్వాత కోపముతీరక నీబుర్రనరికి నీకాసులపేరపహరించి నిన్ను తన్నిపోయిరా! ఇట్టి దారుణము లింగ్లీషుప్రభుత్వమున సాగునా! సాగనిత్తుమా? ఇదే శపథము. ఈహత్యచేసిన వాడెవడైనను వానిని యురిస్తంభ మెక్కించక మానను. జయవీర హనుమాన్—

ఇష్టదైవమా! నాకుతోడైయుండుము—బయట జవానులెవరు?

జవాన్—చిత్తము

వీరా—తలదొరికినదా

జవాన్—ఇప్పుడే నెం 200- తలనొకటి శ్మశానములో రామబందులచే తినబడుచుండగా తాను వదిలించినట్లున్ను పంచాయితీకి రమ్మని సబ్ యినస్పెక్టరుగారికి కబురుచేయగా నందరువెళ్ళిరి.

వీరా—కాగానే శిరస్సిచ్చుటికి తెమ్మని వర్తమానించుము.

జవాన్—చిత్తము-

వీరా—ఏదీ! జోడుతోతన్నిన యానవాళ్ళివియేనా! అవును దీని జీవముండగనే తన్నిరి—వాచినవి. (దగ్గరగాఁజూచి) రెండుచోట్ల బాగుగా రక్తమువచ్చిన యానవాళ్లున్ను పోట్లున్నుయున్నవే! ఆ జోడేదీ!

జవాన్—ఇదిగోనండీ!

వీరా—దీనికి మేకులులేవే! ఈజోడుతో తన్నలేదు— ఈయింటిలో నక్కడ జోళ్లు కనిపించుచున్నవి. ఇటు తెమ్ము

జవాన్—ఇదిగో! తెచ్చినాను.

వీరా—దీనికి మేకులున్నవే. సరిగా నవిపోట్లలోనికి సరిపోయినవి. హనుమాన్! హనుమాన్! శవము మాట్లాడుచున్నది. ఇక నీ యనుగ్రహము—నిజము పలికింపుము.

తే॥ గీ॥ మనసు నరికట్టి బుద్ధిని • మమతదీర్చి
న్యాయమందున దృష్టిని • ఖాయపరచి
యిష్టదైవంబునకు మ్రొక్కి • యెల్లయపుడు
సత్యమును గోర బలుకవే • శవములైన.

ఈ బూట్సుజోడు తానే తన్నితినని చెప్పుచున్నది. మేకుల

కొనలను రక్తపు డాగులుకూడ గలవు. నీవేనా తన్నితివి. నీవెవరవు. ఆగుము సరే! సంగీతము పాడుకొనుచుండగా కారునందు జనమువచ్చి పిస్తోళ్ళతో సాక్షులను నిలువబెట్టి చంద్రికళ తల దరిగిరని కేసు—శవము మంచముపైన చంపబడినట్లు రక్తము వలననూ, అది చిందినబొట్లయొక్క గోడమీద మార్కుల వలననూ స్పష్టమగుచున్నది. •పరుండిపాడుచుండినదా! సరి సరి—నామనస్సు కలతబడుచున్నది. సత్యమింక నందరాకున్నది. అనుమానము నన్ను మ్రింగుచున్నది. తొందరకూడదు. (సబ్ యినస్పెక్టరు తల పట్టించుకొని వచ్చును)

వీరా—(ఆతల చేతపట్టి) చంద్రికళా! ఎట్టి విపరీతము జరిగినది. ఏదీ! నిజము చెప్పుము. చర్మమంతయు తినబడినది. శిరస్సున నొక యంగుళము మాత్రము చర్మముగలదు. ఆహా! వెంట్రుకలిచ్చట యెర్రబారి కురచలైయున్నవేమి! ఎవరయ్యా యిరుగుపొరుగువారలు! పిలువుము. (ప్రవేశింతురు) చంద్రికళ తల కట్టు యెర్రబారి యుండెడిదా! కారణమేమి?

ఇరు—లేదండి. నల్లనైన పెద్దజుట్టు పిక్కలవరకు పడుచుండెడిది.

వీరా—పళ్ళూడిపోయినట్లు వ్రాయబడియున్నది. నోటియందు పళ్ళన్నియునున్నవే. ఈతల కాదేమో! (మొండెమునకతికిచూచి) దీనిదే సందేహములేదు- మిగిలియున్న చర్మమురంగు కత్తి నరుకులయొక్కగుర్తులు దీనితలయేనని చెప్పుచున్నవి. ఆహా! "నిజము దేవుడెరుగు! నీరు పల్లమెరుగు', కానీ అప్పుడు పళ్ళూడనే లేదేమో. జుట్టు దుమ్ముపడి తెగిపోయి యుట్లున్నదేమో! తనలో (అనుమానము మిక్కుటమగుచున్నది) సరే బయటకు పోవుదము. (బైటకువచ్చి) అదేగదా! కారుపోయిన మార్గము. అవిగో "డన్లప్" పట్టాలగుర్తులు. మేమే

ఈహంతకులను మోసికొనిపోతిమని సాక్ష్యమునకు వచ్చియు
న్నవి. సాహేబుగారూ! మీరుపోయి ముద్దాయీ యింటి
యొద్దనున్న కారులలో "డన్‌లప్" పట్టాలకారును పట్టితెప్పిం
చండి. ఇక నిక్కడ చేయవలసిన దేమియును లేదు.

మ॥ అనుమానంబొకచోట దొంగయొకచో • టన్నట్టి సత్యంపు సూ
క్తిని నాబుద్ధినినిల్పి సజ్జనులకున్ • క్షేమంబునే గోరుచున్
ప్రణవం బట్టుల న్యాయమన్పదము సం • భావించుచున్ దీక్షతో
దినముల్ రాత్రులు కష్టముల్ వడక ను • ద్దీపించునే సత్యమున్.

నే నొనర్చిన పరిశోధనమువలన

శా॥ సందేహంబను మేఘమావృతముగా • సత్యంబులో జిక్కనా
నందార్కుండును లేనియట్ల కృషిలో నం • దోపగా వెంబడిన్
మందప్రజ్ఞుడనౌటచేతన్నొకో మ • న్మానసాంభోజమున్
బొందెం జెప్పగరాని దుఃఖమిక నా • పూర్వీకృతంబెట్టిదో.

అనుమానము తోచినపిదప గట్టిగా పనిచేయనిదీ నామనస్సూరకుం
డదు—నామనస్సునకీ నేరమీ ముద్దాయీలు చేయనట్లు కని
పించుచున్నది—వారితో మాట్లాడిజూచితిని—పోలీసువారి
పైన నేదియో ననుమానమున్నట్లు వారు జవాబు చెప్పుటకే
సమ్మతిపడకైరి. కాని భోజనమున కాలస్యమైనది—పోవలెను.

చతుర్థాంకము-తృతీయ రంగము.

స్థలము:-పోలీసు సూపరింటెండెంటు వారి కచేరీ!

(డిప్యూటీ సూపరింటెండెంటు గోపీనాథయ్యరువారు యిన్‌ఛార్జి
గుమాస్తాలతో సిబ్బందితో కూర్చుని టపాజూచుకొనుచుండురు.)

గోపీ:—రీడర్! యీ అర్జీ పూర్తిగా చదువుము.

రీడర్:—యీదిగువ వ్రాలు నిశానీలు చేసినవారు వ్రాసికొనిన అర్జీవి

న్నపములు "ఈ మహాపట్టణములో చంద్రకళయను వారకాంత
ను పబ్లీకుగా మోటారులో వెళ్ళి చంపినారు. తల తెగగొట్టి
పారవేసినారు-సబ్ యిన్‌స్పెక్టరువారు న్యాయం విచారించి సా
క్ష్యం పూర్తిగా పుచ్చుకొని ముద్దాయిలను అరెస్టుచేసి రిమెం
డు పుచ్చుకున్నారు-ముద్దాయీలు కోటీశ్వరులు-రాత్రి రెండు
పెద్దసంచుల కాసులు సర్కిల్ యినస్పెక్టరుగారింటికి 1వ ముద్దా
యీ తండ్రి విజయసేనుడు పట్టుకొని వెళ్ళి స్వయముగా యిచ్చి
నాడు-అయన నెమ్మదిగా విచారణ ప్రారంభించి కేసు పాడుచే
సే తలంపులో నున్నారు-తమరు న్యాయప్రభువులు-మేము పైకి
వచ్చుటకు వీలులేదు - న్యాయముకొరకు ప్రజలు ఘోషించు
చున్నారు - తమ "యిన్‌ఛార్జి" టయిములోనే యిట్టి దురాగ
తములు జరుగనిచ్చినయెడల మీకు కూడా ప్రమోషన్ చేయ
కూడదని చెప్పి పై వారికి అర్జీలు పెట్టుకుంటాము.

దివ్యచిత్తమునకు తేవలెను
పిడుగు అగ్నిహోత్రుడు వ్రాలు
ఆకాశం రామన్న నిశాని
ఖాతాఖానీ భగవంతరాయుడు వ్రాలు

గోపి:—ఏమి! ఆ కేసు ఛార్జీ అయినదిగదా! తిరుగ నేమివచ్చినది.

రీడర్:—బూడ్సుజోడు మేకులు గాయములలో దూరలేదట - తలకాయి వెంట్రుకలు దుమ్ముపడి యెర్రగా నున్నవట - నోటియందు పళ్ళూడలేదట. ముద్దాయీ యొద్ద "డన్‌లాపు" టైరుల కారు లేదట - ఈలా అనుమానములు పుట్టుచున్నవి.

గోపీ:—యారది! వీరారెడ్డి పాండిత్యమా?

రీడర్:—చిత్తము.

గోపీ:—పళ్ళూడగొట్టితేనే బాగుండును. అతనిని పిలిపించుము.

జవాన్:—ఇప్పుడే వచ్చినారు - బయటనున్నారు - పిలువ సెలవా?

గోపీ:—పిలువుము.

జవాన్:—చిత్తము. (వీరారెడ్డి ప్రవేశించును)

గోపీ:—ఏమి రెడ్డిగారు- ఛార్జిషీటు సంతకం చేయక ఆడా యేమికలిగినది.

వీరా:—నామనస్సుకు కేసు నమ్మకం గాలేదు-విచారణచేస్తూన్నాను.

గోపీ:—ఒక కేసుకు రెండు విచారణలా! డయిరీ అంతా జాగ్రత్తగా విన్నాను - లోటు కనిపించదే - మీసందేహములేమి.

వీరా:—నాడైరీ కూడా తాము చూచియే యుందురు. జోడుదెబ్బయున్నచోట రెండు పోట్లున్నవి. ఆ జోడుకు మేకులు లేవు

గోపి:—ఎన్నయ్యా! ముద్దాయీకి ఒక్కజోడేనా యేమి? మరియొకదానితో దన్నియుండకూడదా దానికి మేకులుండరాదా.

వీరా:—ఇంటిలో జోడుదొరికినది దాని మేకులు సరిపోయినవి.

గోపి:—మీకనుభవం తక్కువండి. జోళ్ళకుట్టేవాళ్ళు మేకులువేయుటలోకూడ సందమూ యొక్కచోటనే వాళ్ళకొల్తను పట్టి వేస్తారు ఇంగ్లీషు బూట్సయితే అన్నీ సమంగా పడుతవి ఇలాటి సందేహములున్న యెడల కేసులు బాగానే రుజువవుతవి మీ సందేహములు చూచినాను ఇవే మనవాళ్ళు చెప్పదంటు ప్రశ్నలంటారు ఒకమూల మీ మీద అర్జీలు కురుస్తున్నవి బాగులేదే.

వీరా:—చిత్తము! అర్జీలకేమి వర్షమువలె కురుస్తవి నామనస్సాక్షి పవిత్రముగానున్నందున నాకు భయములేదు. నేను నౌకరీకి రిజైన్ అయిన నిచ్చెదను గాని నామనసొప్పనిదీ నేను ఛార్జిషీటు పెట్టను నాయిష్టమెందుకు తమరు సర్వాధికారులు తామే పెట్టించ వచ్చును.

గోపి:—ఏమి పిచ్చిపట్టుదలయ్యా

వీరా:—పోనీ నాకొక పదిహేను దినములు టైము యివ్వండి స్టేషనురిమెండు పుచ్చుకొనండి యీ లోపట నేను ప్రయత్నము చేసెదను పదహారవనాడు ఛార్జిషీటు తమరు పెట్టించండి. నా అభ్యంతరము లేదు

గోపి:—సరే పరిశోధన తబ్సీళ్లు మాత్రం ప్రతిదినమూ వ్రాయండి.

వీరా:—చిత్తము (నిష్క్రమించును)

గోపి:—(తనలో) ఇతడు చాలా తెలివిగలవాడు; న్యాయస్థుడు; లంచముసంగతి నేను నమ్మను? కేసునందు సందేహములేక పోలేదు. చూచెదగాక నేనునూ పరిశోధించెదను

రీడర్:—స్వయముగానే?

గోపి—చేసెదను

వీరా—(బైటకువచ్చి) హనుమాన్ హనుమాన్ సీకు సీతాన్వేషణమునకు వెళ్ళిననాటిశక్తి నాకొసగుము-సందేహము బాగుగా బలపడినది-చంద్రికళ చావలేదు—ఆమె తన చెలియలి చేతులో రంగూనునందున్నది—ఈసంగతి కారుడ్రైవరు చెప్పిన మాటలవల్ల సూచించినది. ఆ కారునెంబరు రాత్రి ఘాటీలు తనిఖీచేసి తెలిసికొంటిని. ఇట్లు మాట్లాడుతరి నేనుచెప్పనేల గోపీనాథయ్యారు మిక్కిలి మంచివాడు న్యాయమందు పట్టుదలగలవాడు. అర్జీలవలన మనస్సు విరిగియుండును. అంతయు హనుమాన్ దయవల్ల జయం జయం. నాకపజయము లేదు ఇదెపోయి స్టీమరెక్కి రంగూన్ పోవలెను. తనచెల్లెలి అడ్రెస్సుని చెప్పి వ్రాసియున్న కాగితం దొరకినది—పోవలెను.

చంపక మత్తేభము.

జయమని నమ్మి చేయుపని • సర్వశుభంబులనిచ్చుగాక నా
జయమను మానమంచు మది • సందియముండినగావు కార్యముల్
భయమిసుమంతలేక ప్రభు • భక్తిని వీడక న్యాయమార్గముల్
నయమొప్పందిలకించు వారలకగున్ • నానావిధ శ్రేయముల్.

(నిష్క్రమించును.)

4 రంగము—చంద్రికళ పూఁదోట.

(ప్రవేశము: స్వార్థచంద్రుడు:-సూదిగరూపుగాడు).

స్వార్థ—రూపూ! నీవు రంగూన్ యెన్నిసార్లు వెళ్లినావు

రూపు—వందసార్లు వెళ్ళియుంటాను; బాబూ సాహసంలో నాతో సమానుడీలోకంలో లేడు. తమరు వర్తమానించిన పనియేదో చెప్పండి.

స్వార్థ—నేను చెప్పినపని ధైర్యముగా చొరవతో చేయవలెను విను. పోలీసు యినస్పెక్టరు వీరారెడ్డి నేటిదినమే బయలుదేరి రంగూన్ వెళ్ళును నీవాతనితో బోయి ఆస్టీమరేయెక్కి యేమి చేతువో అతనిని సముద్రములో త్రోసివేసి చంపవలెను—చేసెదవా?

రూపు—తప్పక చిటికలోచేసెదను— మీకు అనుమానం అక్కర లేదు. మీకీలాటివెన్ని శేశానండి—మరసితిరా! నావృత్తియే యీలాటిపనులుసేయుట—నేను అసలు యీదేశస్థుడనుకాను బెంగాలులోపుట్టినాను. అనుదినము హత్యలు చేస్తూనేవుంటాను—నాకు మాత్రమొక మోటారుసైకిలివ్వండి. లేనియడల ఆయనసైకిలుతో నేనువెంబడించ వీలులేదు—డ్రెస్సు కూడా కుట్టించండి—సొమ్ముకు వెనుకదీయకండి.

స్వార్థ—తప్పక నిచ్చెదను. నాసైకిలు తీసికొనివెళ్ళుము. ఇదిగో రు 200 డ్రెస్సుకొనుక్కొని జాగ్రత్తగా పోయిరమ్ము.

రూపు—వానిని సముద్రములో త్రోసి వెంటనే సముఖమునకువచ్చి మొక్కుకుంటాము—తర్వాత మీయిష్టము.

స్వార్థ—ఆలాచేసితివా! నీకు రు 1000 లిచ్చెదను.

రూపు—చిత్తము—బాబూ! తమరినే నమ్మినాను. ఏదైనా కేసు వచ్చినా తమరే కాపాడవలెను. (నిష్క్రమించును)

స్వార్థ:—వీరారెడ్డి మాత్రము తెలివినాకులేదని తలంచుచున్నాఁడు రూపుగాడు తనతో స్నేహముచేసియే కొంపదీసి సముద్రములో త్రోసివేయును - సందేహములేదు - పోస్టాఫీసులో వీరారెడ్డి వ్రాయు నుత్తరమును నాకుడిలేవరీ చేయునట్లొనర్చియే యుంటిని. ఇక నంతసమాచారము సూపరింటెంటునకు తెలియదు- ఇంతట తను చావనేచచ్చును-బలే! నాదట్టితెలివి ఇది ధర్మప్రభుత్వము-భేష్-బేష్-వని బాగుగా సాగుచున్నది.

5 వ రంగము (నిష్క్రమించును)

(రంగూన్ ఒక వీధి: ప్రవేశము - వీరారెడ్డి)

క౦॥ అనుమానము లేకయె నా
హనుమానుడు నన్ను గాచె • నన్నిట జయమే!
గనుపించు నెల్ల యెడలను
మనసా నిశ్చలత జెంది • మనుమా స్థిరతన్.

చ౦॥ కటకట సాహసక్రియకు • కద్దొకహద్దు ప్రపంచమందునన్
చటులవిషంబు గ్రక్కుచును • సర్పములట్ల చరించు దుష్టులన్
పటుతరదోషయుక్తులను • బట్టగ శక్యమె బ్రహ్మకైన నిం
కెటులనో న్యాయమున్ గనిను • ఖంచుట చూడగసజ్జనాళికిన్.

సీ॥ పరుల బాధించుటే • పరమధర్మంబయ్యె
న్యాయవిచ్ఛేదమే • న్యాయమయ్యె
వారకాంతలనుంచు • వాడె తీర్పరియయ్యె
వానియిష్టమె సాగ • వలయు జగతి
కూటసాక్ష్యంబులే • కోర్టుల నిండెంచె
యప్రమాణంబుల • కంతులేదు
రౌడీలు పోకిరీల్ • త్రాగుబోతులునూడ
పెద్దలైరిప్పుడు • హద్దుమీరి

గీ॥ ఇదియు నిష్కల్మషంబైన • హృదయమగుట
ద్రోయ మున్నిట గాపాడె • తోయములును

గాక నాకసమును మ్రింగ • గడగునలలు
కీటక సమానున న్నీ • డు కేటిమాట.

కట్టా యెన్ని కష్టములు దాటితిని - రంగూన్ రావలెనని స్టీమరెక్కిన మరురోజుననే తుపాను ప్రారంభించి యంత స్టీమరును తాటియాకు ముక్కవలె సముద్రమున కొట్టుకొనిపోయి 15 దినములవరకును దారియు తెన్నును గనలేక యందరిప్రాణములెప్పుడుబోవునా యని కనిపెట్టి యుండవలసిన నవస్థలో నుంటిని - స్టీమరుపైన బాటసారులలో రూపుసింగను బొందిలీవాడనేక సార్లిట్టి విపరీతములు చూచితినని నా కనేక కథలను జెప్పుచు స్నేహముజేసి యొక దినమున నేనును, ఆతడును ఓడ తట్టుమీద ప్రక్కను నిలువబడియుండగా తటాలున నన్ను సంద్రంబులోనికి త్రోసె. తప్పక వాడీ నేరస్థులవల్ల పంపబడ్డ దూతగా పిమ్మట నాకు దోచినది. ఎట్టి మారణోపాయములు - నేను నాతడు నక్కడనించుక సేపు పట్లుపట్టితిమి గాని హఠాత్తుగా నన్నాతఁడు ముందుకు త్రోయుటవల్ల నేనే లొంగి నీటపడితిని. కలాసులు నా వెనుకనురికిరి - రూపుసింగుకూడ నురికి నన్ను తీయువానివలెనే నా యొద్దకు వచ్చి నన్ను ముంచయత్నించె. ఆతని దుర్మార్గము బాగుగా తెలిసి హృదయంబున హనుమనిలిపి మునిగితిని - వెదకిరి - కనిపించనందున చనిపోతిననుకొని తలచి వెడలిపోయిరి. 4 గంటలీదితిని - మరియొక యోడదారినే వచ్చెను - కేకవేసితిని - నన్ను దీసిరి - బట్టలారవేసుకొని నెమ్మదిగా నా యోడమీద నీ పట్టణము చేరితిని 15 దినములు దాటినందున నీ పాటి నిరపరాధులను విచారణలోకి పెట్టెదరు - సంగతి నిప్పుడే వ్రాసి పంపితిని - ఆహా లోకమెంత దుఃస్థితికి వచ్చినది. న్యాయమునకు తావేలేదా! చూచెదగాక - హనుమాన్! రూపుసింగు కూడా రంగూన్లోనే యుండును - నేను మృతుడనైతినని యాతడు నమ్మియున్నాడు - నా వేషము మార్చి సంగతియెల్ల

యు నిక్కడ సూపరింటెండెంటుతో • జెప్పి వారంట్లు సంతకములుచేయించి చంద్రికళ నరెస్టుచేయవలెను - కానీ పట్టిన పట్టు విడువక పనిచేసెదను - హనుమాన్ హనుమాన్

(నిష్క్రమించును).

6 వ రంగము—సబ్ మేజస్ట్రీటు కోర్టు.

[ప్రవేశము—ముద్దాయీలు, సబ్ యిన్స్పెక్టరు, జవానులు.]

మేజ—ఏమండీ - నేటితో 15 దినములు అయినది - చార్జీషీటు పెట్టెదరా లేక ముద్దాయీలను విడుదల చేయమన్నారా!

సబ్—ఛార్జీషీటు తెచ్చినానండీ - సర్కిల్ యిన్స్పెక్టరుగారు పై పరిశోధనకు వెళ్లినారు - కాని ఆయన స్టీమరుమీదినుంచి సముద్రంలో పడిపోయినట్లు స్టీమరు యేజంట్లవద్దనుంచి సమాచారం వచ్చినది - నా పరిశోధనవల్లనూ డిప్యూటీ సూపరింటెండెంటుగారి పరిశోధనమునను కేసు పూర్తిగా రుజువు అయినది. వారి సెలవుప్రకారం ఛార్జీషీటు తెచ్చినాను - సాక్షులు సిద్ధముగా నున్నారు - విచారించవచ్చును.

ముద్దాయీలవకీలు—విచారించుటకు మాఅభ్యంతరములేదు—సాక్ష్యమొక్కసారిగా పూర్తికావలెను.

మేజ—సరే చార్జీషీటుతెండి—ఫయిలుచేసి రేపుదయము 10 గంటలకే ప్రారంభించి విచారించివేసెదను.

సబ్—తమకొక గంటకన్న యెక్కువపట్టదు- బహుస్పష్టమగు కేసు

ము॥వ—అంతాఅబద్ధమే కూటసాక్ష్యము.

సబ్—అదేమండీ!

ము॥వ—మీరు నిజమైన కేసని ధైర్యముగాచెప్పినారు. నేను నిజము చెప్పెదను. ఇదిఅంతా అబద్ధం-పంచభూతములిది అబద్ధమని సాక్ష్యము చెప్పుచున్నవి-చూద్దురుగాని.

మేజ—రిమెండువ్రాసి రేపటివరకిచ్చినాను- మెడికల్ సాక్ష్యమునకు సమనుచేసి హాజరైన సాక్షులకు పూచీకత్తులు పుచ్చుకుంటాము. (ముద్దాయీలను బయటకు తెత్తురు)

జయం—కూటసాక్ష్యము నాధారముచేసికొని న్యాయచట్టమెంత కల్తబడుచున్నది. దైవమొకడులేడా! పంచభూతములును న్యాయముపలుకవా! మనము జడియ నవసరములేదు- మనోహారిణీ జడియకుము.

భీమ—సాక్ష్యముపన్ని యీదుర్మార్గులు మనప్రాణములు హరించినను లెక్కలేదుగాని నిందలపాలైతిమని వగచుచున్నాను.

చంద్రి—మనమనస్సుల కళంకులేనంతసేపు మనము దైవమునకుగాని, చక్రవర్తికిగాని లోకమునకుగాని జడియనవసరములేదు- (రామశాస్త్రిని శకుంతలనుచూచి) చూడుడు అదె.

కం॥ పొగరున గెలిచితి ననుకొని
తెగవాగుచున్నవాడు • తెల్లంబయ్యెన్
పగజూపగ తరుణంబట
సొగసుగ తనభార్య తనకు • బుద్దులుసెప్పెన్.

రామ—ప్రేయసీ-కిరాతుని యురిఁజిక్కిన పక్షుల దీనాలాపము లాలించ మనస్సు బాధించునుసుమా!

శకుంతల—నాథా మొసలితానుచంపిన జంతువును గాంచి కన్నీరు నింపక తినదట- మీచేష్టలు మర్కట చేష్టలు.

స్వార్థ—మీసములూడదీసినను- పళ్లూడగొట్టినను సిగ్గులేని నీకు విచారము గూడ నెందులకు.

(అందరు నిష్క్రమింతురు)

చంద్రకళ

పంచమాంకము

ప్రథమరంగము.

రంగూన్ పట్టణము—ఒకవీధి.

(చంద్రకళ యోగినివేషముతో గుమ్మములో నిలువబడియుండును.)

చంద్రి—

సీ॥ అనుమానములులేక • యభిమానమునకునై
చనువున చెల్లెలి • జంపినాను
మనుజాధములనమ్మి • మహినాకు గలదెల్ల
వారల కిచ్చియే • వచ్చినాను
"రూపు" జెప్పిన కథ • రూపించిచూడగా
నేరము నాయందె • నిలువఁబడియె
మనసెల్లగలగెన • మ్మకమునుఁబోయెను
తనువెల్ల భయ కంపి • తంబుగాగ
గీ॥ చెలియ! మేనక! నీమాట • చెవినిబెట్ట
నాదుక్షేమంబు గోరెడు • నాతివనుచు
దెలియకను మోసపోతిని • తెల్లమయ్యె
నేమి కాకున్నదో యది • యెవరికెఱుక.

ఆహా! తెలుగుమాట వినుటకే కరవయ్యెను. తెలుగువారెక్కడనున్నారో - ఆకాస్తహిందూస్తానీ రాబట్టి రోజులు గడచుచున్నవి-

రూపుగాడింక నంగడికిబోయి రాడాయెను-ఇన్‌స్పెక్టరు చచ్చెను
గదా! ప్రస్తుత భయములేదు.

చం॥ బ్రతికెడి దెన్నినాళ్లు భవ • బంధములన్ దెగగోయుటెన్నడో
గద యిటువంటి పాపికి సు • కర్మలచేత విరుద్ధధర్మమౌ
పదమని నన్ను నీడ్చికొని • వచ్చెనె పాపపు సంచితంబునీ
యెడనను గాసిజెందగ లి • ఖించెనె పాపపుధాత మోమునన్.

ఎరుక పిడికెడు ధనమన్నట్లామూలనుంచి తెలుగుభాష వినవచ్చుచున్నది. (తెరలో) "భళాతో రాంసుఖీ- కాశీవిశ్వేశనిగారణఫలం-సంతోశనం"-ఆహా! బైరాగిగానోపు-వీనితో కొంత ప్రొద్దుపుచ్చవచ్చును-ఈవీధికే వచ్చుచున్నాడు-భైరాగీ-ఇటురమ్ము-తెలుగుదాన నున్నాను. (ప్రవేశించి)

భైరా:—పరమాత్మా-సుఖీభవ-అమ్మా.
భళాతో-రాంసుఖీ-జగన్నాథ్
కాసీవిశ్వేశ-నిగారణఫలం-సంతోశనం
భళ్లారిరాములూ-భైరాగులవారూ
అహోబలం-మైరాబలం
ఓం-కంచీ-కాళేశ్వరీ-మదనకామేశ్వరీలేహ్యాం
భలా-భల్లాతకీ-సుఖ
రాంబజనలింగశక్తీ-కాలాతిభవానిధీ
శంభలభలవేగోత్తరం- మధ్యానగంగా
హంసలోకాలూ-సబా లక్షయోగం
ప్రదులప్రయోగం-కోమటిభైరాగినండీ
తమకీర్తిలో-ఒకధర్మమండీ
స్త్రీట్లలమూల-బ్రంధువులుగలుస్తారూ
హ్రీమూలప్రయాణం దగుత్తది-బ్రింగారుశాయగలుస్తదీ

తమ గృహమందు గొప్ప విఘ్నము కలుగుతదీ
కళాపూర్ణముఖం-లేఖలుగలసెయ్యి
ప్రశ్న చెపుతానూ-రావమ్మా ప్రశ్న చెపుతాను
పరీక్ష సూడు-సెయ్యిసాపు
మనసుకించబోతుంది-అట్లసూస్తవేవమ్మ

(చంద్రకళ చెయ్యిచాపును- బైరాగి పట్టుకొని)

జగద్రక్షకీ-జననీ రాజేశ్వరి - రక్తకాళేరీ - యెఱ్రమారికమ్మా! కర్ణపిశాచీ! దిగుదిగవే! దిగుదిగుదిగు (అని గంటవాయించగానే పోలీసులు పదిమంది గోడచాటునుండి వచ్చి పట్టుకుందురు) పకడ్ లేవ్-హరామీకు- హాత్ మే బేడీడాలో - చోడోమత్ సైతాన్-

---

ద్వితీయరంగము. (చంద్రికళ అరుగు)

విదూ—ఈ నెలదినములనుండియు జబ్బుస్థితిలోనుంటిని. ఘోరకృత్యములు కన్నులారజూచి బెదిరి మనస్సు చెదిరినది. మనోవ్యాధికి మందులేదు. ఎవరితోనైననూ చెప్పవలెనంటే- స్వార్థచంద్రుని పేరు వినినంత పశువులు నీళ్ళుకూడ త్రాగవు. ఇక నాగతియేమి మేనక మంచమెబట్టినది. కేసు యేమైనదో తెలియలేదు. వీరారెడ్డి అన్యాయముగా స్టీమరుపైన ఛనిపోయెనని యోడ యేజంట్లు వ్రాసిరనియు, అందువల్ల కేసు విచారణ ప్రారంభమైనదనియు 15 దినములక్రిందనె వింటిని.

(ప్రవేశం వెంకమ్మ-బ్రాహ్మణవితంతువు.)

వెంకమ్మ—ఏమి సుబ్బిసెట్టీ! బాగున్నావా ?

విదూ—వెంకమ్మత్తా! నాపేరందరూ విదూషకరావని యనుచుండగా సుబ్బిసెట్టియని చిన్ననాటి పేరేల పిలిచెదవు నాకు కష్టముగా నుండదా ?

వెంకమ్మ—అదిమాత్రమే కాదు అంబసానినుంచి నీతండ్రి ఆస్తి యంతయునీవు పాడుచేసిన సంగతికూడ నాకు జ్ఞాపకమే.

విదూ—అత్తా! అంతేనా. నాకు అచ్చన్నపంతులు జ్ఞాపకంలేడా గణేశరావు జ్ఞాపకంలేడా అతన్నిపోలి పుట్టిన మీశకుంతలను నేనెరుగనా. అత్తాతల్లిపుట్టిల్లు మేనమామ కెరుకలేదా!

వెంక—ఛీ! ఛీ! నోరుముయ్యి. విశేషములు విన్నావా?

విదూ—ఏమిటి అత్తా-నీకూతురు పాత్యం యిచ్చినదా?

వెంక—తెగవేసి. మరీ రెండు కోర్టులలోనూయిచ్చినది. పెద్దకోర్టులో జయంతునకును, చంద్రమతికి, భీమసేనునకూ, వురిసిక్షవిధించినారు. రేపు వుదయం వురి తీస్తారట. కేసు అబద్ధమే కాని దుర్మార్గులు వాళ్ళ కాలా కావలసినదే.

విదూ—అయ్యో అయ్యో-నాశరీరము కొయ్యబారిపోయినది. నోట మాట రావడములేదు. అంతా నాకు తెలుసును. నిరపరాధులు-నిరపరాధులు-వురియే!! కడచూపైననూచూచివచ్చెదను.

వెంక—నీవు విచారిస్తున్నావుగాని స్వార్థచంద్రుడు, నాకూతురు, అల్లుడు రాత్రి పరమాన్నం వండుకున్నారు. చాలామంది సంతోషిస్తున్నారు.

విదూ—వాళ్ళకర్మం - ఆ యిన్స్పెక్టరుకూడా చావనా. నామనస్సు పాడుఅయినది. పోయెదను

[ఇది విష్కంభము]

(తెర లేచును.)

తృతీయరంగము:—ఊరుబయట తోట.

(వురిస్తంభమునొద్ద జయంతుడు-చంద్రమతి- భీమసేనుడు ముఖముల గుడ్డలువేసికొని విచారించుచుందురు. విజయసేనుడునూ, అతని

భార్యయు తెలివితప్పి అక్కడనేలపై పడియుందురు. స్వార్థచంద్రుడు రామశాస్త్రి-శకుంతల మొదలగువారు దగ్గరగానుండి సంతోషము పట్టలేక మాట్లాడుచుందురు.)

వురిదీయువాడు—సమయమైనది-జాగువలదు. మీపాపములనుండి విముక్తిచేయుమని భగవంతుని ప్రార్థించుడు.

జయం—ఇక మమ్ములను తొందరించకుడు. మీయిష్టము వచ్చినట్లు చేసికొనుడు. మేము నిరపరాధులమని మాత్రము లోకమెరుంగునుగాక!

స్వార్థ—అరనిమిషము ఇప్పుడే ఆలస్య మయినది. (మోటారుకారొకటి యతి వేగముగా వచ్చి చేరుననాగి 10 మంది పోలీసువారు కిటారులనదిగి స్వార్థచంద్రుని, శకుంతలను, రామశాస్త్రిని హఠాత్తుగా పట్టుకొని సంకెళ్లువేయుదురు.) ఇదేమి అన్యాయం - రాకూడదని తెలుసును గాని - సెలవుపొందియే చూడవచ్చితిమి పీరాకొక్క బండిదిగి వురిదీయువానికి జడ్జీగారి వుత్తర్వు చూపును.)

వురి—హా దైవమా! నేటికి నన్ను కాపాడితివి. జయంతా నీపైన వచ్చిన కేసు కేవలము కల్పనయని తెలిసి మిమ్ముల విడుదల చేసిరి. మీయిష్టము వచ్చినట్లు పొండు.

జయం—హా! నన్ను రక్షించిన వారెవ్వరు?

పీరా—న్యాయము నిన్ను కాపాడినది. ఇదె చంద్రికళ- చూడుము.

[చంద్రికళను బండిదింపుదురు.]

జయం—హా! చంద్రికళా - మమ్ము నురిస్తంభమునుండి తప్పించితివా - నాకు సరిగా మతిలేను నిన్ను చంపితిమనియేగదా నేరము? ఎట్లువచ్చితివి!

చంద్రమతి—నాథా! మనము కలగనుచున్నాము

భీమ—కాదు! అదె పోలీసువారు ఈచంద్రికళనెక్కడనో పట్టితెచ్చిరి

జయం—ఏదీ జడ్జీగారి యుత్తర్వు?

వీరా—చేతికిచ్చును.

జయం—(చదివి) నిశ్చయమే. నాకు మతితెలియుచున్నది. తల్లీ-తండ్రీ రెండు-రెండు మేము బ్రతికితిమి.

(విజయసేనుడు, భార్యయు తటాలున లేచి "ఏమి యదృష్టము నాయనా" యందురు)

విదూ—(ముందుకువచ్చి) అమ్మా! వీరారెడ్డిగారు! అంతా గ్రహించితిని. దెబ్బఅనగా అలాగుండాలి. ఈచంద్రికళ నెక్కడ పట్టితిరి. తూర్పు సముద్రములోనా.

వీరా—సముద్రము అవతలనే రంగూనులో పట్టినాను.

జయం—ఈమనిషిని మేము చంపితిమనేగదా కేసు.

వీరా—నిజమే. నా అనుమాన మీ మూర్ఖురాలే తనచెల్లెలిని చంపి యాశవము తనదని మీపైన కేసుపెట్టించినదని. అందుపై రంగూను పోతిని. చంద్రికళ దొరకెను. నాయూహనిజమయ్యె. మీరు విడుద లయితిరి. స్వార్థచంద్రునీ అనుచరులనూ పట్టి కొట్టులో వేసితిని. మీరు సుఖముగా పొండు.

జయం—మీకనేక వందనము లాచరించుచున్నాను.

విజయసేనుడు—నాయనా వీరారెడ్డిగారు! మీముఖమైన చూచియెరుగను. అట్టి నాపై నింత నిర్హేతుక జాయమాన కటాక్షము చూపి న్యాయం చేసితిరి- మీకు వందనములు.

వీరా—అయ్యా నేనుచిన్నవాడను. మీరు నాకువందనములనరాదు. ఆశీర్వదించుడు.

విజ—నాయనా నా ఆశీర్వచనముపొంది యుద్యోగప్రాబల్యముతోనూ - సంతానప్రాప్తితోనూ సుఖంబుండుడు.

వీరా—చిత్తము. (విజయసేనుడుమొదలగువారందరునిష్క్రమింతురు)

విదూ—ఇన్స్పెక్టరుగారూ శనివదలినట్లు స్వార్థచంద్రుడు జయిలుకు పోయినాడు నేను మీకంతయు జెప్పి వానికి శిక్షగావించు నుపాయములు చెప్పెదను.

వీరా—నిజమే చెప్పవలెను సుమా.

విదూ—పట్టండి మేనకసాక్ష్యం నెంబరు వకటి. యింటివెనుక శవాలను కప్పిపెట్టిన గోతులు రెండు. నాసాక్ష్యం మూడు. కాసుల పేరుమీదను చీరమీదనున్న రక్తం కోడిరక్తం అనుట నాలుగు. స్వార్థచంద్రుని బూడ్సుమేకులుగాయములలోసరిగా నుండుట అయిదు. కారు 117 నెంబరు బజారుకారగుట ఆరు. కారువానిసాక్ష్యం ఏడు, చాలునాసప్తసంఖ్య సర్వంశుభం-పదండి-పదండి. యింకా-యింకా - అంతా చెప్పుతాను. ఇనస్పెట్టిలో నుంచి మార్గాలుగోడలో కన్నాలూ కూడా చూపుతాను.

వీరా— సరేపద. (నిష్క్రమింతురు)

[చతుర్థరంగము ప్రవేశము: విదూషకుడు—వెంకమ్మ]

విదూ:—ఏమి వెంకమ్మత్తా! ముఖం వ్రేలాడవేసినావు ఆరోజున వున్న సరదా యీరోజున లేదేమి?

వెంక:—శెట్టీ! అంతా యెరిగియుండి వేళాకోళము చేస్తావు నా అల్లుడినీ - నా కూతురినీ కూడా ఖయిదులో వేసినారు - అదేమిటో శెషన్కు కమిట్ చేసినారట - రేపక్కడ విచారణట - వాడమ్మ కడుపుమాడా! యెవడో రెడ్డట - వాడు వెళ్ళి మూలనున్నది ముంగిళ్ళ పెట్టినట్లు రంగములో మూలదాగియున్న చంద్రికళను లాగుకొని వచ్చినాడు - ఇకనేమున్నది - కొంప మునిగినదే - ఆముండకేమో పశ్చాత్తాపము వచ్చినదట

దీని పశ్చాత్తాపము మండా అంతా వప్పుకొన్నదట - దీనికి తోడు మేనకముండ కూడా తెగేసి సాక్ష్యం చెప్పినదట. దానికీ క్షమాపణ యిచ్చినారట - నా కూతురికే యిస్తే అదీ చెప్పియుండునే! ఇక నేమి జరుగునో! రాజులను విడిచిపెట్టినారట - ఏమిన్యాయం - పూర్వం మనువునాడు, బ్రాహ్మణుడు ఏనేరంచేసినా, వదిలేసేవారు - తక్కువవర్ణస్థులు నేరం చేయకపోయినా శిక్షించేవారు - ఆ న్యాయం యిప్పుడేదీ!

విదూ — మంచిన్యాయం చెప్పుచున్నావు - మహానుభావుడు ఆ రెడ్డి గారున్నారు గనుక యీ కేసులో న్యాయం దొరికినది - లేకపోతే తీర్పు - పోయి చూతము రమ్ము —

(యిది విష్కంభము.)

అయిదవ రంగము — కోర్టు.

(శెషన్సుజడ్జి, జూరర్సు- ప్లీడర్సు: ప్రవేశము: ముద్దాయీలు స్వార్థచంద్రుడు చంద్రకళ, రామశాస్త్రి, శకుంతల, రూపు, సాక్షీలు, పోలీసువారు, ప్లీడర్లు)

జడ్జి — ఈ కేసు 8 రోజులు విచారణ జరిగినది. 2వ ముద్దాయీని జయంతుడు మొదలగు సాక్షులు చంపినట్లు కేసు కల్పనచేసి వారికి శిక్ష చేయించుటకుగాను చంద్రకళ తన చెల్లెలగు శోభనాచలమును బలాత్కారముగా చంపి ఆనవాలు మాపు చేయుటకై తల రామబందులచే తినిపించి మొండెమును గుర్తించునట్లు సాక్ష్యము ప్రాటుచేసి నిరపరాధులకు శిక్ష కలుగజేసెను. ఈ శిక్షలు జరుగకుండా యిన్స్పెక్టరు వీరారెడ్డి నానా శ్రమలుపడి చంద్రకళ దాగియున్న ప్రదేశమునకు రంగూన్‌పోయి యీ మనిషి నరెస్టుచేసి తెచ్చి ఆయురిస్తంభ మెక్కుటకు సిద్ధముగానున్న నిరపరాధులను విడుదల చేయించి నిజమగు నేరస్థులపై కేసుపెట్టెను. శోభనాచల మను మనిషిని గొంతుకకోసి 1వ ముద్దాయీ చంపినట్లున్ను, అప్పుడు 2వ ముద్దాయీ తలయున్ను 3వ ముద్దాయీ శరీరమున్ను అడవిపట్టినట్లున్ను స్పష్టముగా రుజువైనది. 4వ ముద్దాయీ యీనేరముకు సహాయభూతురాలైయుండి సకల విధముల నేరస్థులకు తోడ్పడెను- 5వ ముద్దాయీ కేసులో మొదటి నుండియు పనిచేసినవాడు- కత్తినూరి దాచుట మొదలు శోభనాచలం తల 4వ ముద్దాయీ చేతినుండితీసికొని రామబందులకాహారముగా నిచ్చువరకుపనిచేసెను- 2వముద్దాయీ స్వతస్సిద్ధముగా దుర్మార్గురాలు కానట్లున్ను 1వ ముద్దాయీ ప్రోత్సాహమువల్ల యీ దుష్టవర్తనకు లోనైనట్లున్ను ఆ మనిషి నడవడి వలననే తేటపడుచున్నది. ఇప్పుడు మిక్కిలి పశ్చాత్తాప స్థితియందున్నది. కేసులోనున్న హాంశములు స్పష్టముగా చెప్పివేసి కోర్టువారి రక్షణను కోరుచున్నది. పైగా వారకాంతల కొక విన్నపము చేసికొనుటకు సెలవిమ్మని కోరుచున్నది. 1,3 ముద్దాయీ ఎంతమాత్రము మన్నించ తగ్గవారు కారు. వారికి ఉరిశిక్ష విధించడమైనది. 2వ ముద్దాయీ చంద్రికళకు పశ్చాత్తాపము పూర్తియగుటకు యావజ్జీవద్వీపాంతరవాసము విధించబడినది. 4,5 ముద్దాయిలకు 4 యేళ్లు కఠినసరకము విధించబడినది. పోలీసు సర్కిల్‌యిన్స్పెక్టరు వీరారెడ్డి నడవడి చాలా శ్లాఘాపాత్రముగానున్నది. అతని మంచినడవడి ప్రత్యేకము పోలీసు యిన్స్పెక్టరు జనరల్ వారి నోటీసులోనికి తీసికొనిరాబడుచున్నది. 2వ ముద్దాయీకి తమవారితో మాట్లాడుటకు సెలవీయబడినది.

(తెరపడును.)

కోర్టుబయట మీటింగు.

(ప్రవేశము: వారకాంతలగుంపులు—పోలీసుహవాలాలో చంద్రకళ.)

చంద్రి—సహోదరీమణులారా!

నా మనోంబుజాతంబు ముకుళీకృతంబై యున్నకారణంబుననూ ప్రస్తుత కష్టశతంబు నన్నుముంచి పైయూపుటవలననూ కలుగనున్న యిక్కట్టులు గుండె నీరు చేయుచున్నందునను, నాలుకతడబడి నోట మాటరాక శరీరము వడకుచు నేమియుజెప్పలేని యవస్థలో నుండియున్నదానను.

నేనొక క్షత్రియకన్యను. నా తల్లి కూటికిలేక చిన్ననాడనన్ను వారకాంతపాలొనర్చె. ఆ వారకాంతయు ధనముచే దులదూగుచుండుటచే నన్నతిగారాబంబుగ పెంచి సమస్త విద్యలు నేర్పించెను. కాని, కుల మర్యాదలనుబట్టి నాకు కులవృత్తియే శరణంబొనర్చె. రూపమును, తెలివియు, విద్యయు, నా సొమ్మగుటచే నెందరినో మోసపుచ్చి యెంతయో ద్రవ్యమార్జించియుంటిని. ఈకథలు మీకెల్లరకు విశదమే. నేను చెప్పనక్కరలేదు. సోదరీమణులారా! మీకెరిగి యున్న జత్తులకన్న నేను వేయిమడుంగు లెక్కువనేర్చియుంటిని. నా పరాపకారపారీణత నా యన్యాయబుద్ధి నా దుర్గుణపరంపరలు కొంతవర కనగా సహస్రాంశము మీరీ నాటక ప్రదర్శనవలన వినియేయుందురు కాని కట్టకడపటి పనులవలన నా పాప మెక్కువయై దొరకిపోతిని యేమైన నేమి? ఎవరెన్ని చెప్పినను సరే. స్త్రీబుద్ధి యెన్నడును కఠినముకాదు. స్త్రీయెన్నడు పాపము చేయు స్వభావముకలదికాదు. మన వారకాంతల నిందించుచు ననేకులనేక మాటలు చెప్పెదరు. నిజముచేత వారొనర్చెడి కార్యములట్లే యుండును. గాని వారి దుష్కార్యములు వారు బుద్ధిపూర్వకముగా చేసినవికావు. పురుషులే దానికి కారకులు - చిన్ననాటనుండియు

పురుషుల చేతులలో లాలింపబడి వారిగుణములనే నేర్చుకొని వారిలో వారికి గల భేదములు కుట్రలు గ్రహించి మన మాప్రభువుల బోలి సకల పాపములుచేసి తుదకు నరకమును పొందుచున్నాము. మనకన్న యీ మతమునం దారితేరిన మనతల్లులు తాము పుణ్యకార్యములనే చేయుచుంటిమనియు స్వధర్మము ననుష్ఠించుట పుణ్యమని నమ్మి మనకు బుద్ధులు చెప్పుచున్నారు, అమ్మలారా! ఏది యెట్లున్నను మన మొనర్చిన కార్యములకు మనము బాధ్యులము. నమ్ముడు. నావిషయములో సర్వమును స్వార్థచంద్రుడే చేసెను, యదార్థములో నేనేమి బాధ్యురాలను కాను. అయిన శిక్ష నేనేయనుభవింపవలసివచ్చినది. అగ్నిసాక్షిగా వివాహమైన పెనిమిటియైనచో బాధ్యత సమముగా నుండును. అది లేనప్పుడు, నరమాంసము తినదగినదేమైనయెడల, మనవిటులు మనలను కోసియే తినియుందురు. అట్టి వారి వలలజిక్కి వారివలన శరీరములు పాడుచేసికొని, మారు పేర్లతో పిలువబడుచు సంతానములేక యేజాతి పిల్లనోకొని యాపిల్లను పాడుచేసి "నన్నుపోలి బ్రతుకు" మని, యాశీర్వదించుట యెంత పాపమో యోచింపుడు. ఈ విషయమై యొక గ్రంథము వ్రాయగలను. నాకు నోపికగాని శక్తిగానిలేదు. మనస్సు చెదిరినది నేను దైవమును ప్రార్థించెదను. చంద్రికళ చనిపోవుటలేదు నేటితో వ్యభిచారవృత్తి చనిపోయినదని నమ్ముడు. ఇంకటినుండి వారకాంతానామము నశించవలెను. వారకాంత లుండరాదు. మీరందరు వివాహములు చేసికొనవలెను. సంసారులై సుఖముగా కాలక్షేపము చేయుడు. ఇంతకన్న చెప్పలేను నేనిక సంగీతము పాడుకొందును.

(అని సంగీతము పాడును. నృత్యముచేయుచు భక్తిరసము హెచ్చి "హా! పాపిని! పాపిని! దయగనవే - కనవే" యని పాడుచు హఠాత్తుగా దైవమదె కనిపించి నన్ను రక్షించితినని యనుచున్నాడు. వచ్చెద వచ్చెద. నా పాపములు క్షమింపబడినవి వచ్చుచున్నాను.)

(అని నేలపడి మృతిజెందును)

(తెరపడును

6 వ రంగము-విజయసేనుని మందిరము

(విజయసేనుడు జయంతుడు - వీరారెడ్డి-నీతిమతి- చంద్రమతి- బంధువులు-పురోహితులు, అందరుండగా పెండ్లి అయిదవరోజున భీమసేనునకు, సుమతి నప్పగింతురు.)

జయం—తల్లిదండ్రులారా నేటికి బయటపడితిమి అన్నిచిక్కులును వదలెను, దైవానుగ్రహమున నిక నేచిక్కులు రాకుండ కాలము గడుపగలము. (పురోహితులు దీవించెదరు)

(విదూషకుడు—మేనక ప్రవేశము)

విదూ—అయ్యా జయంతమహారాజా మీ కష్టములు గట్టెక్కినవి మీ శ్రమకు ప్రతిఫలముగా నీపట్టణమందలి భోగస్త్రీలందరూ వ్యభిచారకృత్యము త్యజించి తమ పాతవిటుల నెంత ముఖ్యులైననూ విడనాడి వివాహములు చేసికొని నేటిదినమున బ్రాహ్మణులకెక్కడ తీరిక లేదు ఈమేనక మొదట నెంత పాపిగానుండెనో యంత గుణవతియయ్యెను నేనీమేనకను వివాహమాడ నిశ్చయించుకుంటిని అందరి యనుజ్ఞకొరకై వచ్చియున్నాను. తోచిన సహాయము చేయవలెను

జయం-ముఖ్యముగా చేసెదను వ్యభిచారము నావలన మాపుమాసెనని వినుట కానందించుచున్నాను మంత్రీ! ఆతనికి కావలసినదిమ్ము

మంత్రి—చిత్తము

అందరు— శ్రీ జార్జి చక్రవర్తికి జే. బ్రిటిష్ న్యాయమునకు జే. ఇన్స్పెక్టరు వీరారెడ్డికి జే- అని కేకలువేయుదురు. (తెరవాలును)

ఇది సర్వము పంచమాంకము
సంపూర్ణము.

END OF
TITLE